
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
గురువారం
9 అక్టోబర్ 2025
పేజీలు : 08
Follow :

# కనిపించని ఎన్నికల జోష్

***పంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు సర్కార్ రెడీ అవుతున్నా, పల్లెల్లో మాత్రం జోష్ కనిపించడం లేదు. ఒకప్పుడు గ్రామాల్లో సర్పంచ్ పదవికి మంచి క్రేజ్ ఉండేది. ఫండ్స్, పవర్స్ ఉండడం వల్ల ఓ పది పనులు చేస్తే.. పేరు రావడంతో పాటు చేతిలో నాలుగు పైసలు ఆడేవి. కానీ గడిచిన పదేండ్లలో పరిస్థితి మారిపోయింది. ఎన్నిక ల్లో లక్షలకు లక్షలు ఖర్చు పెట్టి గెలిస్తే, అప్పటి ప్రభుత్వం పల్లె ప్రగతి పేరుతో సర్పంచులపై పనుల భారం మోపింది. మెడ మీద కత్తి పెట్టి మరీ పనులు చేయించింది.***

*ఆత్మకూర్, సెప్టెంబర్ 8 (జనం సాక్షి):*

దీంతో దొరికినకాడల్లా మిత్తికి తెచ్చి, నగలు కుదవబెట్టి, చివరికి భార్య మెడలో పుస్తెలమ్మి సర్పంచ్లు పనులు చేశారు. కానీ తర్వాత బిల్లులు ఇవ్వకపోవడంతో సర్పంచులంతా అప్పులపాలయ్యారు. ఈ క్రమంలో అప్పుల వాళ్ల వేధింపులు భరించలేక దాదాపు 60 మంది సర్పంచులు ఆత్మహత్య చేసుకున్నారు. ఇప్పటికీ బకాయిల కోసం తిరుగుతున్న మాజీ సర్పంచులను చూసి గ్రామాల్లో చాలామంది ఆ పదవి పేరు చెప్తేనే ఆమడ దూరం పోతున్నారు. అందుకే ప్రభుత్వం ఓవైపు ఎన్నికలకు రెడీ అవుతున్నా.. పల్లెల్లో మాత్రం జోష్ కనిపించడం లేదని పలువురు చెబుతున్నారు.



**పల్లెల్లో కనిపించని జోష్..**

ఈ ఏడాది ఫిబ్రవరి మొదటి వారం సర్పంచుల పదవీ కాలం ముగిసింది. ఒకప్పుడు ఎన్నికల గడువుకు ఆరు నెలల ముందే గ్రామాల్లో హడావిడి మొదల య్యేది. టికెట్ల కోసం ఎమ్మెల్యేల దగ్గర క్యూకట్టి పైరవీలు చేసుకునేవారు. పార్టీలు, కులాల వారీగా విందు రాజకీయాలు జోరుగా సాగేవి. కొన్నిచోట్ల చాటుమాటుగా సర్పంచ్ పదవులకు వేలం పాటలు నిర్వహించేవారు. పంచాయతీలను ఏకగ్రీవం చేసేందుకు గ్రామపెద్దలు కసరత్తు ప్రారంభిం చేవారు. కానీ ఈసారి పరిస్థితి భిన్నంగా ఉంది. ఎక్కడా, ఎలాంటి సందడి కనిపించడం లేదు.స్థానిక సంస్థల ఎన్నికల కోసం తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుండటంతో గ్రామాల్లో రాజకీయ సందడి మొదలైంది. ఈ మిగతా 2లో..




# 69వ వరంగల్ జిల్లా స్థాయి పాఠశాల క్రీడలు ప్రారంభం

- **కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి**

**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 8 (జనంసాక్షి):** 69వ వరంగల్ జిల్లా స్థాయి పాఠశాల క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమం వరంగల్ ఓ సిటీ స్టేడియంలో బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా ముఖ్య అతిథిగా హాజరై, క్రీడలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ:"విద్యతో పాటు క్రీడలలోనూ రాణించడం ద్వారా సమగ్ర వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని, క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సహనశక్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థులు క్రీడలలో పాల్గొని భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని వరంగల్ జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చే విధంగా క్రీడలలో రాణించాలని తెలిపారు... విద్యార్థులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపాలని, ప్రభుత్వం మీకు అన్ని విధాలుగా మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు. జిల్లా నలుమూలల నుండి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొంటున్నారు. కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, ఖోఖో తదితర క్రీడాంశాల్లో మిగతా 2లో..



# స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధిచెప్తారు

- **బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్**

**దస్తూరాబాద్, అక్టోబర్ 8 (జనంసాక్షి):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీదే విజయమని బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ చేసిన బాకీ కార్డులను ఆవిష్కరణ చేశారు. రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ చేసిన మోసాలను ఇంటి ఇంటికి బాకీ కార్డు రూపంలో ప్రజల ముందుకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను వివరించాలని ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముడికే ఐలయ్య యాదవ్, మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

- **ఓడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్..**

**ఖానాపురం, అక్టోబర్ 8(జనం సాక్షి):** కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను వేంటనే అమలు చేయాలని వరంగల్ ఓడిసిఎంఎస్ చైర్మన్ గూగుల్ లోతు రామస్వామి నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని అశోక్ నగర్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ బాకిపడ్డ బాకీకార్డులను ప్రజలుకు అందచశారు ఈ కార్యక్రమంలో ఒడిసిఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అబద్ధపు 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆ ఆరు గ్యారంటీలను అధికారంలోకి వచ్చిన 100 రోజులలో అమలు చేస్తామని దొంగ హామీలు కాంగ్రెస్ నాయకులు ఇచ్చారని ఆయన విమర్శించారు..మళ్ళీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లుకోసం ప్రజల్లోకి ఎలా వస్తారని ఆయన ప్రశ్నించారు. ముందు ఆరు గ్యారంటీలను అమల చేశాకే. బాకీ పడ్డ మొత్తం ప్రజలకు అందించి ఆ తరువాతే ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ నాయకులు అసెంబ్లీఎన్నికలలో ఇచ్చిన గ్యారంటీలకు బాకీపడ్డ ఈ బాకీకార్డు చూపించి కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్,రామ సహాయం ఉపేందర్ రెడ్డి, మండల నాయలు పిన్నపు రెడ్డి, తిరుపతి రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ యాదగిరి రావు స్థానిక నాయకులు పాల్గొన్నారు.





# ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్

- **నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి...**
- **బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బాకీ కార్డులు పంపిణీ...**

**చెన్నారావుపేట, అక్టోబర్ 8(జనం సాక్షి):** ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు.



అధికారంలోకి వచ్చిన తర్వాత 100 రోజులలోనే 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేస్తామని చెప్పి 700 మిగతా 2లో..

# కనిపించని ఎన్నికల జోష్

పరిస్థితిని తమకు అనుకూలంగా మలచుకునేందుకు కొంత మంది సర్వే సంస్థలను వాడుకుంటున్నారు. వివిధ పల్లెల్లో పార్టీల వారీగా ఆర్థిక స్థోమత కలిగిన వారు, ఆశావహులు, గతంలో పోటీ చేసి ఓటమి చెందిన వారి గురించి వివరాలను ఆరా తీస్తున్నారు.

**సలహాలిస్తున్న అపరిచితులు**

వారి నంబర్లను ఎలాగోలా సేకరించి ఫోన్లు చేస్తున్నారు. తమ సంస్థ సర్వే ఫలితాలు ఎన్నికల్లో కచ్చితంగా ఉంటాయని చెబుతూ నమ్మబలుకుతున్నారు. మీరు ఫలానా వార్డులను, వర్గాలను, కమ్యూనిటీని కాస్త మచ్చిక చేసుకోండంటూ కూడా ఉచిత సలహాలిస్తున్నారు. తమ వివరాలన్నీ వాస్తవంగా ఉన్నవే చెబుతుండటంతో నిజమేనని గ్రామ అగ్ర నేతలు, నాయకులు నమ్ముతున్నారు.

**సర్వే సంస్థల పేరుతో ఫోన్ల సంభాషణ**

'హలో అన్నా.. ఈసారి మీ గెలుపు గ్యారంటీ అంటూ గతంలో బరిలోకి దిగి ఓడిపోయిన నాయకుడికి అవతలి వ్యక్తి భరోసా. 'హలో..!మాజీ సర్పంచి గారూ మీ ఊళ్లో సర్పంచ్ ఎన్నికల కోసం సర్వే చేయించాం. కాస్త కష్టపడితే ఈసారీ మీదే గెలుపు అంటూ ఓ మాజీ ప్రజాప్రతినిధి కాల్. ఇక నీరుకుళ్ళ గ్రామపంచాయతీ పరిస్థితి చూస్తే గ్రామంలో మొత్తం ఓటర్లు 3640 ఇందులో పురుషులు 1775 స్త్రీలు 1865 మొత్తం వార్డులు 12 1వ వార్డులో 304, 2 వ వార్డులో 299, 3 వ వార్డులో 299, 4 వ వార్డులో 294, 5 వ వార్డులో 313, 6 వ వార్డులో 300, 7 వ వార్డులో 317, 8 వ వార్డులో 304, 9వ వార్డులో 312, 10 వ వార్డులో 295, 11వ వార్డులో 303, 12వ వార్డులో 300 నీరుకుళ్ళ గ్రామపంచాయతీ కుర్చీలో కూర్చోబోయే మహిళ ఎవరో వేచి చూద్దాం?

## ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్

రోజులు గడిచినా కూడా ఇప్పటికీ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను, మహిళలను, యువకులను, నిరుద్యోగులను, వృద్ధులను ఇలా అన్ని వర్గాల ప్రజలకు హామీలు ఇచ్చి మోసం చేసిందన్నారు.రెండు లక్షల రుణమాఫీ చేస్తానని రైతులను తీవ్రంగా మోసం చేసిందని, రైతు భరోసాను ఎగగొట్టింది, యాసంగి వడ్లకు బోనస్ ఇవ్వలేదని పంటలకు సరిపడా యూరియాను అందించకుండా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్, పిఎసిఎస్ చైర్మన్లు చింతకింది వంశీ, మురహరి రవి, మాజీ జెడ్పిటిసి బానోతు పత్తి నాయక్, జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు అనుముల కుమారస్వామి, అమ్మ రాజేష్, కొండవీటి ప్రదీప్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి భూక్య రవీందర్, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు మంచోజు మనోజ్ కుమార్, సోషల్ మీడియా మండల ఇన్చార్జి బోడ మురళి నాయక్, పలు గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 69వ వరంగల్ జిల్లా స్థాయి పాఠశాల క్రీడలు ప్రారంభం

పోటీలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి,జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, జిల్లా యువజన మరియు క్రీడల అధికారిని సత్యవాణి, జిసిడిఓ ఫ్లొరెన్స్, డిసిఇబి కార్యదర్శి కృష్ణమూర్తి, జిల్లా పాఠశాల క్రీడల కార్యదర్శి సోనబోయిన సారంగపాణి, జిల్లా వ్యాయామ విద్య ఉపాద్యాయ సంఘం అధ్యక్షులు పాక శ్రీనివాస్, అధ్యక్షులు మన్నెం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి జలగం రఘువీర్, కోశాధికారి వెంకటేశం, రిటైర్డ్ పిఈటి చెన్నబోయిన రామదాసు, పీజీహెచ్ఎం రాజుబోయిన బిక్షపతి, హనుమకొండ జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి కుమార్, అండర్ 19 ఎస్ జిఎఫ్ సెక్రెటరీ నరేడ్ల శ్రీధర్, వరంగల్ జిల్లా వ్యాయామ విద్యఉపాధ్యాయులు, జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పరిశీలించిన ఎమ్మార్వో వనజ రెడ్డి



**జైపూర్ అక్టోబర్ 8 (జనంసాక్షి) :** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా. గురువారం నాడు మంచిర్యాల జిల్లా జైపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు నామినేషన్ స్వీకరణ కేంద్రాలను, రిటర్న్ ఆఫీసర్ రూమ్ ల ఏర్పాట్లను జైపూర్ తహసిల్దార్ వనజ రెడ్డి, ఎంపీడీఓ జి సత్యనారాయణ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణు చందర్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ ఎంపీవో, శ్రీపతి బాపూరావు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ కార్యాలయ సూపర్డెంట్ భాగ్య లక్ష్మి , సీనియర్ అసిస్టెంట్ మధులత పాల్గొన్నారు, తదనంతరం ఎంపీడీఓ కార్యాలయం లో మండలం లో ఎంపీటీసీ/ జడ్పీటీసీ ల ఓటర్ జాబిత లను పరిశీలించారు. ఈ కార్యక్రమం లో బి. ఉదయ్ కుమార్ పంచాయతీ కార్యదర్శి జైపూర్, బి. సాయి కిరణ్ పంచాయతీ కార్యదర్శి మిట్టపల్లి మరియు కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## కారుణ్య నియామక పత్రాలు అందజేయాలి

**శ్రీరాంపూర్(జనంసాక్షి):** అనారోగ్య కారణం వలన మెడికల్ ఇన్వాల్యుడేషన్ అయిన సింగరేణి ఉద్యోగుల వారసులకు సింగరేణి యాజమాన్యం వెంటనే నియామక పత్రాలు అందజేయాలని గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య,ముస్కె సమ్మయ్య,బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కే బాజీ సైదా ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఉద్యోగాలు ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నాక వారి వారసులకు ఇంటర్వ్యూలు పూర్తిచేసి,వైద్య పరీక్షలు చేసిన యాజమాన్యం ఏడు నెలలు గడుస్తున్న పోస్టింగ్ ఆర్డర్లు ఇవ్వకపోవడం శోచనీయమని,అదే కార్మికుడు వారసునికి ఉద్యోగం కావాలని సంవత్సర కాలంలోపు దరఖాస్తు చేసుకోకపోతే ఉద్యోగం ఇవ్వని యాజమాన్యం ఇప్పుడు సంవత్సరకాలం సమీపిస్తున్న వారసులకు ఉద్యోగాలు ఇవ్వకపోవడం ఏం న్యాయమని,యాజమాన్యం కేవలం రాజకీయ ప్రలోభాలకు తలొగ్గి రాష్ట్ర ప్రభుత్వం,రాజకీయ నాయకులతో పోస్టింగ్లు ఇప్పించడానికి కాలయాపన చేస్తుందని వారు ఆరోపించారు.శ్రీరాంపూర్ డివిజన్లో దాదాపు 90 మందికి యాజమాన్యం పోస్టింగ్లు అందజేయడంలో ఆలస్యం చేయడం వలన ఉద్యోగి అన్ఫిట్ అయి వారసునికి ఉద్యోగం రాక ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారన్నారన్నారు. సెప్టెంబర్ 22వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులకు లాభాల వాటా ప్రకటించిన రోజు వారసులకు ఉద్యోగ నియామక పత్రాలు ఇస్తామని చివరికి ఆ రోజు కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. యాజమాన్యం వెంటనే స్పందించి ఉద్యోగుల వారసులకు వెంటనే ఉద్యోగ నియామక పత్రాలు అందజేయాలని కోరారు.

## ధర్మపీఠంపై దాడి మనువాదుల దుర్మార్గం ప్రధాని మౌనం సిగ్గుచేటు

**అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**



**భీమదేవరపల్లి, అక్టోబర్ 08(జనం సాక్షి) :** సుప్రీం కోర్టు జస్టిస్ బి.ఆర్.గవాయ్‌పై న్యాయవాది రాకేష్ కిషోర్ అక్టోబర్ 6న చేసిన దాడిని తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు తీవ్రంగా ఖండిస్తూ బుధవారం ముల్కనూరులోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వారు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ మాట్లాడుతూ దళిత వర్గానికి చెందిన సుప్రీం ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేయడం సనాతన ధర్మం పేరుతో మనువాదులు చేస్తున్న దుర్మార్గానికి నిదర్శనమన్నారు. ఇది భారత రాజ్యాంగంపై దాడి చేయడమే.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ స్పందించకపోవడం దేశానికి సిగ్గుచేటు అని విమర్శించారు.ధర్మపీఠంపై దాడి జరగడం ప్రపంచ దేశాల ముందు భారత ప్రతిష్ఠను దెబ్బతీసిందని,ఈ ఘటనకు ప్రధాన మంత్రి బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ రాస్తారోకోలో దళిత జేఏసీ,రైతు సంఘాల నాయకులు కవ్వ లక్ష్మారెడ్డి,డ్యాగల సారయ్య,ఎదుల పురం తిరుపతి, ఆదరి శ్రీనివాస్,రేణిగుంట్ల బిక్షపతి,తూముల సదానందం, మాట్ల వెంకటస్వామి,అంబాల చక్రపాణి, బొల్లంపల్లి ప్రకాష్, మంచాల రమాదేవి, వేముల జగదీష్, తాళ్లపల్లి జగన్, ఒగ్గే శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థను అణచివేయాలని చూస్తున్న బీజేపీ

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి**



**శాయంపేట, అక్టోబర్ 8 (జనం సాక్షి) :** కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఓట్ల చోరికి పాల్పడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థను అణచివేయాలని చూస్తుందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశానుసారం మండలంలోని కాట్రపల్లి, నూర్జాన్పల్లి, సాధన పల్లి ,రాజు పల్లి గ్రామాల్లో బీజేపీ ఓటు చోరీ ఆపాలంటూ ప్రజల నుండి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ అధికార దుర్వినియోగానికి పాల్పడిందని, దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధారాలతో చూపి, అలుపెరగని పోరాటం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బూతు స్థాయి కార్యకర్తల నుండి డివిజన్ స్థాయి నాయకుల వరకు పాల్గొనాలని, ప్రజాక్షేత్రంలో బీజేపీ బాగోతం బయట పెట్టాలని అన్నారు. అలాగే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి గ్రామాలను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాల చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాసని చంద్ర ప్రకాష్ ,పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, చక్రపాణి, మారపెల్లి రవీందర్, వైనాల కుమారస్వామి, చిందం రవి ,అబ్బు ప్రకాశ్ రెడ్డి ,రఘుపతి రెడ్డి ,కొమ్ముల భాస్కర్ , కొమ్ముల సదానందం, జగన్ ,సతీష్, తిరుపతిరావు, రామచంద్రు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో వోల్వో శిక్షణ

**నస్పూర్(జనంసాక్షి):** సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువకులు, సింగరేణి ఉద్యోగులు,మాజీ ఉద్యోగుల పిల్లలకు,పరిసర గ్రామాల భూ నిర్వాసితులకు సంస్థ ఆధ్వర్యంలో వోల్వో ఆపరేటర్ ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు శ్రీరాంపూర్ జిఎం ఎం శ్రీనివాస్ బుధవారం ప్రకటనలో తెలిపారు. 18-35 సంవత్సరాల వయస్సు,పదవ తరగతి ఉత్తీర్ణత,హెవీ గూడ్స్ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు.ఎస్సీ/ఎస్టీ వర్గాలకు వయస్సు మినహాయింపు ఉన్నట్లు,ప్రతి బ్యాచ్ కి 60 మంది చొప్పున వారికి మెడికల్ ఫిట్నెస్ అవసరమని పేర్కొన్నారు.ట్రైనింగ్ పూర్తి చేసిన తర్వాత ఎంవిటిసి ద్వారా సర్టిఫికేట్ ఇవ్వబడునని, పూర్తి చేసిన దరఖాస్తులు అక్టోబర్ 10 వ తేదీలోపు సంబంధిత ఎంవిటిసిలలో అందజేయాలని పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని శిక్షణలో పాల్గొనేవారు భవిష్యత్తులో మంచి అవకాశాలు పొందుతారని తెలిపారు.

## నామినేషన్లకు సర్వం సిద్ధం : ఎంపిడిఓ



**బోథ్,అక్టోబర్ 08 (జనంసాక్షి) :** రాబోవు స్థానిక సంస్థలైన ఎంపీటీసీ, జడ్పీటీసీ సర్వం సిద్ధం చేసినట్టు ఎంపిడిఓ రమేష్ అన్నారు.బుధవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు.నేటి నుండి మూడు రోజుల పాటు ఎంపిడిఓ కార్యాలయంలో నామినేషలను స్వీకరించడం జరుగుతుందనీ తెలిపారు. నామినేషన్ ప్రక్రియకు సంబంధించిన సామాగ్రి, ఫారాలు రిటర్నింగ్ అధికారులకు అందజేయడం జరిగిందన్నారు..

## ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగరాలి



**మల్హార్, అక్టోబర్ 08(జనం సాక్షి) :** ఆరు గ్యారంటీలు అమలుపై స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను నిలదీసి స్థానికంలో ఓటుతో కాంగ్రెస్ కు బుద్ధిచెప్పాలి అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి అన్నారు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు తాడిచర్ల గ్రామంలో గడపగడపకు బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ బాకీ కార్డు అందజేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామని అన్నారు. ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగురవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మలహర్ రావు మండల అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గోనే శ్రీనివాస్ రావు, మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, మాజీ పాక్స్ చైర్మన్ రామారావు, మండల నాయకులు కోట రవి గౌడ్, తాడిచర్ల గ్రామ కమిటి అధ్యక్షులు అన్నమనేని మధుసూదన్ రావు,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద..
- నేడు మొదటి విడతలో 5 మండలాల్లోని 64 ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ..



**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 8(జనంసాక్షి):** జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండు విడతల్లో జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలకు, రెండు విడతల్లో గ్రామ పంచాయతీలకు( సర్పంచ్, వార్డు సభ్యులు)ఎన్నికలు నిర్వహించనున్నామని తెలిపారు. అక్టోబర్ 23 న మొదటి విడతలో వరంగల్ రెవిన్యూ డివిజన్ పరిధిలోని (5 మండలాలు) గీసుగొండ, సంగెం, రాయపర్తి, పర్వతగిరి, వర్ధన్నపేట మండలాల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. అక్టోబర్ 27 తేదీన రెండవ విడతలో నర్సంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని (6 మండలాలు) చెన్నారావుపేట, దుగ్గొండి, నల్లబెల్లి, నెక్కొండ, నర్సంపేట, ఖనాపూర్ మండలాల్లో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు జరుగుతాయని అన్నారు. సర్పంచ్లు, వార్డు సభ్యులకు జిల్లాలో రెండు విడతలుగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నవంబర్ 4వ తేదీన రెండవ విడతలో 5 మండలాలలో 157 సర్పంచ్, 1350 వార్డు మెంబర్లకు, నవంబర్ 8వ తేదీన మూడవ విడతలో 6 మండలాలలో 160 సర్పంచ్, 1404 వార్డు సభ్యులకు, ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొత్తంగా జిల్లాలోని 317 గ్రామపంచాయతీలలో 2 వేల 754 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సర్పంచ్ వార్డు, సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ నిర్వహించిన అదే రోజు ఫలితాలు వెలుపడతాయని అన్నారు. జడ్పిటిసి, ఎంపిటిసి ఓట్ల లెక్కింపు నవంబర్ 11న ఉంటుందని అన్నారు. నేడు మొదటి విడతలో జిల్లాలోని 5 మండలాలలోని ఐదు జడ్పిటిసి స్థానాలకు నామినేషన్ సేకరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 130 ఎంపీటీసీ స్థానాలకు 694 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో 303 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా జిల్లాలో 317 గ్రామ పంచాయతీలకు గాను 2754 కూలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు , అందులో 69 గ్రామపంచాయతీలలోని 24 వార్డులు క్రిటికల్ గా, 88 గ్రామపంచాయతీల్లోని 780 వార్డులో సెన్సిటివ్ గా, 5 గ్రామపంచాయతీల్లోని 58 వార్డులను హైపర్ సెన్సిటివ్గా గుర్తించి ఎన్నికలు సజావుగా జరుగుటకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.



## భూపాలపల్లి అభివృద్ధి రమణారెడ్డి ఘనత

- మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు హింగె మహేందర్

**రేగొండ అక్టోబర్ 8(జనం సాక్షి):** భూపాలపల్లి నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత గండ్ర వెంకటరమణారెడ్డి ది అని మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు హింగె మహేందర్ విమర్శించారు. మండల కేంద్రంలో బుదవారం బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు కోలేపాక భిక్షపతి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హింగే మహేందర్ మాట్లాడుతూ బుగులోని జాతర లో ఆలయానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నిధులు మంజూరు చేయగా అటవీ అనుమతులు రాకపోవడంతో పనులు ప్రారంభం కాలేదన్నారు. జిల్లా కేంద్రంలో ఆసుపత్రి నిర్మించి చికిత్స కోసం వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా సొంత ఖర్చుతో ఉచిత భోజనం సమకూర్చిన గొప్ప మనసు కలిగిన రమణారెడ్డి ని విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని గండ్ర వెంకట రమణారెడ్డి భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ పాపిరెడ్డి, బీఆర్ఎస్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఏనుగు లింగారెడ్డి, నాయకులు పసుల రత్నాకర్, తడక శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి అంతం మన పంతం

- క్షయ వ్యాధిపై నెలవారి సమీక్ష సమావేశం
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్



**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 0 8(జనం సాక్షి):** బుధవారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ సంబంధిత ఆధికారులతో క్షయ వ్యాధి నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ రెండు వారాల మించి దగ్గు ఉన్న వారందరినీ, గుర్తించి తెమడ పరీక్ష చేయించాలని, అవసరమైతే ఎక్సే కూడా తీయించడానికి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కి పంపించాలని, టీబీ వ్యాధి ఆరు నెలలు మందులు వాడినచో నయం చేయబడుతుందని, కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్, డబ్ల్యూహెచ్వో కన్సల్టెంట్ డాక్టర్ బ్లేస్సి, కె.వి.రాజు హెల్త్ ఎడ్యుకేటర్,టీబీ కోఆర్డినేటర్ నీలిమా శ్వేత, అశోక్, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్, ల్యాబ్ టెక్నీషియన్ తదితరులు పాల్గొన్నారు.

## మంచి నీరు, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతపై అవగాహనా సదస్సు



**ఏటూరునాగారం, అక్టోబర్ 08(జనంసాక్షి) :** పోషణ మాసం కార్యాచరణ లో భాగంగా ఏటూరునాగారం సిహెచ్సీ నందు సీడీపీఓ ప్రేమలత మరియు మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో గర్భిణీలకు, బాలింతలకు మరియు పిల్లలకు మంచి నీరు, వ్యక్తి గత పరిసరాల పరిశుభ్రత పై అవగాహనా సదస్సు, బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు ప్రారంభించడం పై అవగాహనా సమావేశాలు ఆశా, అంగన్వాడీ టీచర్ కలిసి ఆరునెలల లోపు వయసున్న పిల్లల గృహ సందర్శన అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమం లో సీడీపీఓ ప్రేమలతగారు మాట్లాడుతూ మంచి నీరు, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన సదస్సును ఆరోగ్యకరమైన జీవితానికి, వ్యాధుల నివారణకు ప్రాముఖ్యత ఇవ్వాలని వ్యక్తిగత శుభ్రత (శరీర పరిశుభ్రత, చేతులు శుభ్రపరచుకోవడం) మరియు పరిసరాల పరిశుభ్రత (ఇంటి చుట్టుపక్కల శుభ్రంగా ఉంచడం, వ్యర్థాల సరైన పారవేత) గురించి వివరించారు. కలుషిత నీరు, అపరిశుభ్రత వల్ల వచ్చే వ్యాధులను నివారించడానికి పరిశుభ్రతా అలవాట్లను అవలంబించాలని సూచించారు. మరియు శిశువు పుట్టిన మొదటి 30 నుండి 60 నిమిషాలు వెంటనే తల్లి పాలు ఇవ్వటం వలన, కోలాస్ట్రం మెట్టమొదట వచ్చే పాలలో ఉంటుందని ఇది త్రాగించటం వలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిని పెంచి వ్యాధులనుండి దూరంగా ఉంచుతాయని తెలిపారు, ఆశా, అంగన్వాడీ టీచర్ కలిసి ఆరు నెలల లోపు వయసున్న పిల్లల గృహ సందర్శన నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏసీడీపీఓ కల్పన, మెడికల్ ఆఫీసర్స్, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు, సాఖీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీఐ యాక్టుపై అవగాహన కలిగి ఉండాలి

**విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ఆర్టీఐ యాక్టుపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం 2005, ఆర్టీఐ కమిషనర్ బి.భారతి లక్పతి నాయక్, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు ఆర్టీఐ వారోత్సవాలలో భాగంగా బుధవారం భూపాలపల్లి విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్ హాజరై ఆర్టీఐ యాక్ట్ 2005 పై తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో సర్కిల్ ఆఫీసు అకౌంట్స్ ఆఫీసర్లు, ఇంజనీర్లు, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## పిఆర్టీయూ మండల నూతన కార్యదర్శి ఎంపిక



**పెద్ద వంగర అక్టోబర్ 08(జనం సాక్షి) :** పిఆర్టీయూ మండల నూతన కార్యదర్శి ఎంపిక. బుధవారం మండలంలో కిస్టు తండా ప్రాథమిక పాఠశాలలో మండల అధ్యక్షులు గంగిశెట్టి రమేష్ కుమార్, అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.మండల శాఖ ప్రధాన కార్యదర్శిగా పోచంపల్లి పాఠశాల ఉపాధ్యాయులు మహమ్మద్ యాకూబ్ పాషాను ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్షులు మిర్యాల సతీష్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి చాగార్ల ముడి శ్రీధర్,ఎన్నికల పరిశీలకులుగా నెల్లికుదురు మండల ప్రధాన కార్యదర్శి గొట్టి ముక్కుల శ్రీనివాస్ రెడ్డి, బూసాని సోమయ్య,జిల్లా అధ్యక్షులు మిర్యాల సతీష్ రెడ్డి, వారి సమక్షంలోనే జరిగాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సంక్షేమమే పి ఆర్ టీ యూ లక్షంగా పనిచేస్తుందన్నారు.తరువాత మండల శాఖ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన వెల్డి సురేష్ను వివిధ వేదికల్లో ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానాలు పొందిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమం లో శివరాత్రి అంజయ్య, విద్యా సాగర్, బాలరాజు, ఉపాధ్యాయులు శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డి, వేణు మాధవ్, కవిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సోమన్న ఆలయ హుండీ ఆదాయం రూ.26,27,977 లక్షలు

**పాలకుర్తి, అక్టోబర్ 08(జనంసాక్షి) :** శ్రీ సోమేశ్వరలక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో స్వామివారి హుండీ లెక్కిం పు కార్యక్రమాన్ని ఆలయ అధికారులు నిర్వహించగా రూ.26.27,977 లక్షల ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో మోహన్ బాబు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని ఆలయ కళ్యాణ మండపంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని భువనగిరి దేవాదాయ ఇన్స్పెక్టర్ ఎస్. నిఖిల్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 మార్చి 21 నుండి అక్టోబరు 8 వరకు భక్తులు హుండీలో సమర్పించిన 201 రోజుల ఆదాయాన్ని లెక్కించినట్లు తెలిపారు. హుండీలో అమెరికా కరెన్సీ 32 నోట్లు, (317 డాలర్లు), ఉగాండా దేశానికి చెందిన కరెన్సీ (5000 సీలింగ్స్), ఇంగ్లాండ్ కు చెందిన 1(5 పౌండ్లు), కొరియా 1(1000), యూరోపిన్ 1(10 యూరోలు) లభించినట్లు తెలిపారు.

## స్థానిక ఎన్నికలను అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి పారదర్శకంగా నిర్వహించాలి

**ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు**



**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 8 (జనం సాక్షి):** రానున్న ప్రాదేశిక ఎన్నికల నిర్వహణ పట్ల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండి పారదర్శకంగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు కోరారు బుధవారం దుగ్గొండి మండల పరిషత్ సమావేశ కార్యాలయంలో ప్రాదేశిక ఎన్నికలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రాదేశిక రెండో విడత ఎన్నికలపై మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు అధ్యక్షతన రిటర్నింగ్ అధికారులకు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు జోనల్ అధికార్లకు పంచాయతీ కార్యదర్శులకు ఎన్నికల నియమావళి మరియు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్నికల నియమవ్వాలి ప్రకారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారిని లెక్కల అరుంధతి మండల పంచాయతీ అధికారి శ్రీధర్ గౌడ్, ఎస్సై రణధీర్ రెడ్డి, మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, ఏఈ మంగ్య నాయక్, పంచాయతీ కార్యదర్శులు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**చెన్నారావుపేట, అక్టోబర్ 8 (జనంసాక్షి):** పురుగుల మందు తాగి ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పాపయ్యపేట గ్రామంలో బుధవారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం... ఇదే గ్రామానికి చెందిన ఆవుల వెంకన్న (60)కు గత కొద్దిరోజులుగా మానసిక స్థితి బాగుండడం లేదు. అంతేకాక అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాడు. దీంతో జీవితంపై విరక్తి చెంది మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం నర్సంపేట లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్తుండగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య భూలక్ష్మి, కుమారుడు ఉన్నారు. మృతుడి భార్య భూలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.

## తాడిచర్ల టూ భూపాలపల్లి రోడ్డుకు రైట్ రైట్

- మాజీ ఎంపిపి మలహాల్ రావు



**మల్హర్, అక్టోబర్ 08 (జనంసాక్షి) :** మలహార్ రావు మండల ప్రజలు చాలా కాలం నుంచి ఎదురు చూస్తున్న ఖమ్మం పల్లి టూ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి అటవీ మార్గం నుంచి రోడ్డుకు అన్ని అనుమతులు ఇస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో నం 101 ఇచ్చింది అని మాజీ ఎంపీపీ చింతల పల్లి మాలహల్ రావు ఒక ప్రక టనలో తెలిపారు.వారు మాట్లాడుచూ రోడ్డు కు ఫారెస్ట్, అన్ని అనుమతులు ఇప్పి ంచిన తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు మండల ప్రజల తరుపున తెలిపారు.అతి తొందరగా రోడ్డు ప నులు ప్రారంభించబడుతుంది తెలియజేయుటకు సంతోషిస్తున్నాం అని అన్నారు.


## బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు విడుదల చేయాలి



**పరకాల, అక్టోబర్ 8 (జనంసాక్షి):** బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం రోజున ఎస్ఎఫ్ఐ పరకాలమండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బెస్ట్ అవైలబుల్ పాఠశాలకు మూడేళ్లగా బకాయిలు చెల్లించకపోవడం వల్ల విద్యార్థి తల్లిదండ్రులకు పాఠశాలలు లేఖలు రాశాయని, దీనివల్ల పాఠశాలలో చదువుతున్న 23 వేల మంది దళిత, 7వేల మంది గిరిజన విద్యార్థులు చదువు దూరమయ్యే పరిస్థితి ఉందన్నారు. 154 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలన్నారు. గత ఆరు నెలలుగా విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారనీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే బకాయిలు విడుదల చేయాలన్నారు. లేదంటే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, విజయ్, అన్వేష్, రాకేష్, కృష్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వర్ధంతిలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**బెల్లంపల్లి, అక్టోబర్ 8, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకుడు లెంకల శ్రావణ్ కుమార్ తండ్రి లెంకల ఓదెలు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో బుధవారం టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి హాజరై ఓదెలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శ్రావణ్ కుమార్ ను ఓదార్చి మనోధైర్యం అందించారు. కష్టకాలంలో పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అరుణ్ వాల్మీకి, డీసీసీ ఓబీసీ కో చైర్మెన్ బండి లక్ష్మణ్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బుకాల రంజిత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కిరణ్, పాల్గొన్నారు.



## పైసలుంటేనే పోటీ చెయ్

- అభ్యర్థులకు ఓటర్ల సలహా
- అభిమానం అంటూ పరేషాన్ చేయొద్దు
- పైసలు పెడితేనే గెలుస్తావు అంటూ హుకుం

**బెల్లంపల్లి, అక్టోబర్ 8, (జనంసాక్షి):** పైసలుంటేనే పోటీ చెయ్ లేకుంటే పోటీ చెయ్యకు అని అనుచరులు, ఓటర్లు అభ్యర్థులకు సలహాలు ఇస్తున్నారు. ఇది రంగంలో ఉన్న అన్ని పార్టీల నాయకులకు వారి అనుచరులు ఇచ్చే సూచన. ఇప్పుడు పోటీ చేసి తీరా సమయానికి నాదగ్గర పైసలు లేవంటే కుదరదు. పైసలు పెట్టేతట్టు ఉంటేనే పోటీ చెయ్ లేకుంటే సప్పుడు లేకుండా మూలకు కూసో అంతే కాని అభిమానం అంటూ లేనిపోని లెక్చర్లు ఇస్తే కుదరదు అంటూ ఆశావహ అభ్యర్థులకు ఒకవైపు అనుచరులు, మరోవైపు ఓటర్లు ఝలక్ ఇస్తున్నారు. ఇప్పుడు గింత ఖర్చు చేస్తా, గంత ఖర్చు చేస్తా అని తీరా పోలింగ్ నాడు చేతులెత్తేస్తే మాత్రం ఊరుకునేది లేదని ఖరాఖండిగా చెబుతున్నారు. అవతలి పార్టీ వారు విచ్చలవిడిగా ఖర్చు చేస్తే మీరు మాత్రం ఆస్థాయిలో ఖర్చు చేయకుంటే మాత్రం అప్పటికప్పుడు వదిలేయాల్సి వస్తుందని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనే ఇలాంటి హెచ్చరికలు ఆశావహ అభ్యర్థులకు ఎదురవుతు న్నాయి. మరోవైపు ఓటర్లు సైతం అందరు అభ్యర్థులు పైసలు ఇచ్చేదాకా ఓటేసేదే లేదని, అందరి పైసలు ముట్టినంకనే అప్పుడు ఓటేసేతందుకు వస్తామని ఘంటపథంగా చెబుతున్నారు. కాగా ఎంపీపీ అభ్యర్థులు ఖర్చుకు వెనకాడటం లేదు కాని ఇతర అభ్యర్థులు మాత్రం గెలిస్తే ఎంపీటీసీగా తప్పించి చేసేది ఏం లేదు. కాబట్టి పార్టీ ఫండ్ తో ప్రచారం అందులోనే ఖర్చులు చేయాలనే ఆలోచనలో ఉన్నారు. ఒకవేళ ఓడినా, గెలిచినా పర్వాలేదు అని సేఫ్ సైడ్‌లో ఆలోచిస్తున్నారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో ముఖ్యంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్యనే హోరాహోరి జరగనుంది. మధ్యలో మేమున్నాం అంటూ బీజేపీ సైతం పోటీలో కనబడ్డప్పటికి అది మాత్ర మేనాలే క ఇరు పార్టీల గెలుపోటములను ప్రభావితం చేస్తుందా అనేది వేచి చూడాల్సిందే.

## షీ టీం వరంగల్ వారి అవగాహన సదస్సు




**వరంగల్ ఎంజీఎం, అక్టోబర్ 8(జనంసాక్షి):** టీ సేఫ్ అప్ యొక్క ప్రాముఖ్యత మరియు మహిళపై జరిగే సైబర్ నేరాలపై హన్మకొండ లోని గవర్నమెంట్ హై స్కూల్ న్యూ శ్యాంపేట్ జాగీర్ నందు షీ టీం వరంగల్ వారి అవగాహన సదస్సు ను షీ టీమ్ వరంగల్ సీఐ కే. సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు.మహిళలపై జరిగే నేరాలు, ఘోరాలు,అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో అందరు భాగస్వామ్యం కావాలని తమవంతు బాధ్యతలను నిర్వర్తించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల మహిళల మీద జరిగే నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ కానిస్టేబుల్ కే. వంశీ కృష్ణ అన్నారు. హన్మకొండ లోని గవర్నమెంట్ హై స్కూల్ న్యూ శ్యాంపేట్ జాగీర్ స్కూల్లో దాదాపు 100మంది విద్యార్థి,విద్యార్థినిలతో మహిళలపై జరిగే అత్యాచారాలు, మహిళలపై జరుగుతున్న సైబర్ నేరాలు, అఘాయిత్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ సందర్భంగా వరంగల్ షీ టీమ్ కానిస్టేబుల్ కే. వంశీ కృష్ణ మాట్లాడుతూ అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్, వాట్సాప్,స్నాప్ చాట్, టెలిగ్రామ్ లాంటి సోషల్ మీడియాలో అపరిచితులతో వ్యక్తిగత ఫొటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాల పై అవగాహనా కలిగి ఉండాలని, తెలియని ప్రదేశాలకు ఒంటరిగా ప్రయాణం చేయవలసి వచ్చినప్పుడు అందరు టీ-సేఫ్ ఆప్ ను ఉపయోగించుకోవాలని, టీ-సేఫ్ ఆప్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, ఉద్యోగాలు చేసే మహిళలకు తాము పనిచేసే ప్రదేశాలలో అసభ్యకరంగా ప్రవర్తించే వారి పట్ల, ఆకతాయుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వారితో తమ వ్యక్తిగత విషయాలు పంచుకోరాదని సూచించారు. ఎవరైనా మహిళలపై అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా వెంటనే షీ టీమ్ వరంగల్ పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ 1930 కి ఫిర్యాదు చేయాలని, మా షీ టీమ్ మొబైల్ నంబర్స్ సీపీ వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నెంబర్ 8712685142, ఎస్ఐ వాట్సాప్ నెంబర్ 8712685270 కు ఫిర్యాదు చేయాలనీ, ఫిర్యాదు చేసిన వారి వివరాలను చాలా గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గౌట్ హై స్కూల్ న్యూ శ్యామ్ పేట్ జాగీర్ హెడ్ మాస్టర్ మరియు ఉపాధ్యాయులు మరియు షీ టీమ్ కానిస్టేబుల్ కే. వంశీ కృష్ణ, ఎండీ. ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్‌ను ఆకస్మిక తనిఖీ

- జిల్లా మేనేజర్ రాజు నాయక్



**మహా ముత్తారం అక్టోబర్ 8 (జనంసాక్షి):** మండల కేంద్రంలో ఉన్నటువంటి అత్యవసర సేవల108 అంబులెన్స్ ని భూపాలపల్లి జిల్లా మేనేజర్ వి, రాజు నాయక్ ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీ చేశారు. బుధవారం అంబులెన్స్ వాహనంలో అందులో ఉన్నటువంటి రికార్డ్స్ ని మరియు మెడికల్ స్టాక్ వెహికల్ కండిషన్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అత్యవసర సేవల కొరకు మెడిసిన్స్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ అందుబాటులో ఉంచుకోవాలని వారు ఆదేశించారు.వర్షాకాలంలో వచ్చేటువంటి సీజనల్ వ్యాధులకు ఎలా వైద్యం అందించాలో అత్యవసర సమయంలో కొన్ని పద్ధతులు పాటించాలని సిబ్బందికి సూచనలు తెలియజేశారు.అత్యవసర సేవలో ఎటువంటి డివిషన్ లేకుండా కాల్ రాగానే తొందరగా బయలుదేరి వారిని దగ్గరలో ఉన్న హాస్పిటల్ కి తొందరగా చేర్చాలని సూచించారు. ఎప్పటికప్పుడు వాహనం కండిషన్ చెక్ చేసుకోవాలని సూచించారు. మీరు చేసే వృత్తి పట్ల ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు.

## గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలి

- ఎంపీడీవో కి విన్నవిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**మంగపేట అక్టోబర్ 08 (జనంసాక్షి):** మండలంలోని రమణక్కపేట గ్రామ పంచాయతీ పరిధిలో డ్రైనేజీ, సిసి రోడ్లు, వీధిదీపాల సమస్యలపై తక్షణమే పరిష్కారం చూపాలని ఎంపీడీవో బానోత్ బద్రు కు వినతిపత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు. బుధవారం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల రవి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బానోత్ బద్రు ను కలిసి గ్రామంలోని సమస్యల పై పరిష్కారం చూపాలని కోరారు. అనంతరం రవి మాట్లాడుతూ వర్షాకాలంలో గుట్ట మీద వరద నీరు ఇళ్లలోకి రావడం వలన అనేక ఇబ్బంది కలుగుతుంది అని గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు మంజూరు అయినా కానీ, ఇప్పటివరకు పూర్తిస్థాయిలో వేయకపోవడంతో ఉన్న రోడ్లు కూడా ఆ వరదకు కొట్టకపోయే పరిస్థితి ఏర్పడింది అని రవి వాపోయారు. అదేవిధం గా గ్రామంలో వీధి దీపాలు సరిగ్గా లేక చిమ్మచీకటి నెలకొంటుందని ఈ సమస్యలపై వెంటనే పరిష్కారం చూపాలని ఎస్ఎఫ్ఐ నాయకులు కోరారు.



# ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి



**బెల్లంపల్లి, అక్టోబర్ 8, (జనంసాక్షి):** ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధ వారం బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో తహసీల్దార్ శ్రీనివాస్‌కు ఆటో యూని యన్ నాయకులు వినతిపత్రాన్ని అందజే శారు. ఈసందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షుడు హబీబ్ పాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయా ణం వల్ల ఆటో డ్రైవర్ల బతుకు అగమ్య గోచరంగా మారిందని అన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణాన్ని తప్పు పట్టట్లేదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అమలు చేశారని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణానికి తాము ఏమాత్రం వ్యతిరేకం కాదన్నారు. కాని 89 మంది ఆటో డ్రైవర్స్ ఆర్థిక ఇబ్బందులతో ఆత్మగౌరాన్ని చంపుకోలేక ఆత్మహ త్యలకు పాల్పడి చనిపోయారన్నారు. నెన్నెల మం డలం జంగాల్ పేట గ్రామంలో ఫైనాన్స్ వాళ్ళు ఆటో తీసుకెళ్లడంతో మనస్తాపం చెంది ఎంతో భవిష్యత్తు ఉన్న 22 ఏళ్ల యువతి ఆత్మగౌ రవం చంపుకోలేక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకు ందని అన్నారు. తాము అడగకముందే 2023 ఎన్నికలకు ముందు మార్పు రావాలి అంటు ప్రచా రం చేస్తూ ఉంటే ఇకనైనా మా బతుకులు మారు తాయేమో అని నమ్మి ఓటు వేసి ప్రభు త్వం ఏర్పా టులో క్రియాశీలక పాత్ర పోషించా మని అన్నా రు. ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడు స్తున్నా మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను ప్రభుత్వం పక్కన పెట్టిందన్నారు. ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలకు 25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వా లని, సంవత్సరానికి ఇస్తానన్న 12 వేల రూపా యలు ప్రతి నెల ఇవ్వాలని, ఆటో డ్రైవర్స్ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ప్రైవేట్ ఫైనాన్స్ ఆగడాలు అరి కట్టడానికి ప్రత్యేక జీవోలు తీసుకురావాలని, మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాలలో రోడ్ల విస్తరణ చేస్తున్న క్రమంలో ఆటో పార్కింగ్, ఆటో అడ్డాలు కోల్పోయినచోట్ల పార్కిం గులు, ఆటో అడ్డాలకు స్థలాలు ఏర్పాటు చేయాల ని డిమాండ్ చేశారు. ప్రతి మండల కేంద్రంలో ఆటో కార్మికులు సేద తీరడానికి, భోజనం చేయడానికి, ఆటో కార్మికుల సమావే శాలు ఏర్పా టు చేసుకో వడానికి ఆటో భవన్ ఏర్పాటు కోసం ఒక ఎకరం స్థలానికి కేటాయిం చాలని డిమాండ్ చేశారు. ఒకవేళ మా డిమాం డ్లను నెరవేర్చక పోతే అన్ని రాజకీయ పక్షాలను, ప్రజా సంఘాల ను ఏకం చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం



**బోథ్,అక్టోబర్ 08(జనంసాక్షి):** బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ అన్నారు.బుధవారం సొనల మండలంలోని మహదు గూడ, జైతుగూడ,కేశవ్ గూడ ఆదివాసీ గ్రామస్తులు మాజీ ఎంపీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయంలోనే ఆదివాసి గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందాయి, గూడాలను గ్రామ పంచా యతీలుగా చేసిన ఘనత ఉంది అన్నారు.వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుంది అని ధీమా వ్యక్తం చేశారు.

# సైనిక్ స్కూల్లో సీటు సాధించిన బోథ్ విద్యార్థి



**బోథ్,అక్టోబర్ 08 (జనంసాక్షి):** బోథ్ పట్టణంలోని నాగభూషణం పాఠశాలకు చెందిన కోచర్ల వికుర్వన్ 6 వ తరగతి విద్యార్థి నేషనల్ సైనిక్ స్కూల్లో సీటు లభించిం ది.ఇటీవల విడుదలైన 3వ దఫాలో ఝార?ండ్ రాష్ట్రంలోని టిలైయా సైనిక్ స్కూల్ కి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయులు కిషోర్ కుమార్ పేర్కొన్నారూ. సీటు సాధిం చిన విద్యార్థి పట్ల తల్లిదండ్రులు మాధవి కిరణ్ తోటి పాఠశాల విద్యార్థిలు,ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేసి అభినందించారు.

# వన్యప్రాణి సంరక్షణ చిత్రలేఖన పోటీలు




**కాళేశ్వరం , అక్టోబర్ 08,(జనంసాక్షి):** వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల ముగింపులో భాగంగా భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో చిత్రలేఖన పోటీలు నిర్వహించి అవగాహన కల్పించడం జరిగింది.అక్టోబర్ 2వ తేది నుండి 8వ తేది వరకు జరిగిన ఈ కార్యక్రమం గురించి బయాలజీ టీచర్ బి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వన్యప్రాణుల సంరక్షణ వల్ల జీవవైవిధ్యాన్ని,పర్యావరణ వ్యవస్థల సమతుల్యత ను మరియు వన్యప్రాణుల మనుగడను కాపాడటానికి భారత ప్రభుత్వం 1972లో వన్యప్రాణి సంరక్షణ చట్టం చేసిందని తెలిపారు. ప్రకృతిలో నుండి చాలా జంతువులు అంతరించి పోతున్నాయని, ఇంకెన్నో జంతువులు రెడ్ డేటా బుక్ లో చేర్చబడి ప్రమాదం అంచున ఉన్నాయని, ప్రతీ జంతువు పర్యావరణ పరిరక్షణలో భాగమేనని వాటిని మరియు వాటి సహజ ఆవాసాలను సంరక్షించవలసిన ఆవశ్యకత ఎంతో ఉందని విద్యార్థులకు వివరించారు.ఇలాంటి కార్యక్రమాల వల్ల అంతరించిపోతున్న జాతులను మరియు జన్యు వైవిధ్యాన్ని కాపాడటం మరియు ఫుడ్ చైన్ కు విఘాతం జరగకుండా చూడాలని బయాలజీ టీచర్ తిరుపతిరెడ్డి చెప్పారు.ఈ కార్యక్రమానికి పాఠశాల హెడ్ మాస్టర్ అనిల్ కుమార్ అధ్యక్షత వహించి విజేత లకు బహుమతులు అందించారు.సీనియర్ ఫిజిక్స్ టీచర్ రాజిరెడ్డి మాట్లాడుతూ మన పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనదేనని ప్రతీ పౌరుడు దీనిలో భాగమై జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజయ్య,అనిల్, సమ్మయ్య,అనిత, కవిత,కిరణ్ కుమార్, కోటేశ్వర్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పెద్దకర్మకు కార్యక్రమానికి హాజరైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



**నేరడిగొండ అక్టోబర్7(జనంసాక్షి):** మండలంలోని వాగ్దారి గ్రామానికి చెందిన పాత్రికేయుడు జాదవ్ రామారావు తమ్ముడు జాదవ్ పరశురాం ఇటీవలే మృతి చెందారు.ఇట్టి విషయం తెలుసుకున్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ బాధితుల స్వగ్రామమైన వాగ్దారి గ్రామానికి వెళ్లి వారూ.నిర్వహించిన పెద్దకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట నాయకులు బొండిడి మాజీ సర్పంచ్ ఆడే జనార్ధన్ నాయక్ బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రూప్లా సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి రాథోడ్ సుభాష్ యండి సద్దాం తదితరులు పాల్గొన్నారు.

# కుక్క కాటును నిర్లక్ష్యం చేయవద్దు

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ సరోజ



**చెన్నారావుపేట, అక్టోబర్ 8(జనంసాక్షి):** కుక్క, కోతి కరిచిన వెంటనే రన్నింగ్ టాప్ కింద 15 నుండి 20 నిముషాల పాటు సబ్బుతో కడుగాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ సరోజ సూచించారు. కరిచిన గాయం పైన ఎలాంటి కట్టు కట్టకుండా చూడాలన్నారు. ఈ మధ్య కాలంలో కుక్క కాటుతో రేబిస్ వ్యాధి సోకి మరణించిన వార్తలు తరుచుగా వింటున్నామని, ప్రజలు సకాలంలో చికిత్స తీసుకుంటే వ్యాధిని అరికట్టి మరణాలు సంభవించ కుండా చూడవచ్చని తెలిపారు. కుక్క, కోతితో పాటు పిల్లి, ఎలుక కరిచిన వెంటనే తగు జాగ్రత్తలు తీసుకోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదిస్తే యాంటీ రేబిస్ టీకాలు వేస్తున్నామని తెలిపారు. గత నెలలోనే కుక్క కాటుతో 22 మందికి, కోతి కాటుతో 23 మందికి, ఎలుక కాటుతో 5 గురికి, పిల్లి కాటుతో ముగ్గురికి మొత్తం 53 మందికి టీకాలు వేసినట్లు తెలిపారు. అక్టోబర్ నెలలో కుడా కేసుల సంఖ్య బాగా పెరిగిందని ప్రజలు కుడా వాటి బారిన పడకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# సింగరేణిలో గుండె జబ్బుల పై అవగాహన సదస్సు

**భూపాలపల్లి అక్టోబర్ 8 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియా కేటీకే%–%5 ఇన్‌క్లైన్ గని పరిధిలోని ఉద్యోగులకు గుండె సంబంధిత వ్యాధులు స్ట్రోక్ పై అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి డాక్టర్ పద్మ మెడికల్ ఆఫీసర్ ప్రధాన వక్తగా హాజరై గుండె జబ్బులు, స్ట్రోక్ కారణాలు, లక్షణాలు, నివారణ చర్యలు జీవన శైలిలో మార్పులు ద్వారా వాటిని ఎలా నివారించవచ్చో వివరించారు. ఈ కార్యక్రమంలో %ఎ% మాచర్ల రమేష్ గని మేనేజర్, సందీప్ కుమార్ వెల్ఫేర్ ఆఫీసర్, గుర్తింపు సంఘం పిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి, ప్రాతినిధ్య సంఘం పిట్ సెక్రటరీ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఉత్కంఠ రేపుతున్న హై కోర్టు తీర్పు

**బెల్లంపల్లి, అక్టోబర్ 8, (జనంసాక్షి):** బీసీ రిజర్వేషన్ల బిల్లుపై హైకోర్టు తుది తీర్పు నేటికి వాయిదా వేయడంతో ఇప్పటికే అన్ని పత్రాలు సిద్ధం చేసుకున్న ఆశావాహులు ఉత్కంఠ గురయ్యారు. ఉదయం నుంచి కోర్టు తీర్పు ఏమొస్తుం దోనని ఎదురు చుసిన ఆశావాహులకు మరికొంత సమయం ఎదురు చూడక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఉదయం నుంచి ఎన్నికల ఫలితాల కోసం ఎదురు చూసినట్టు హైకోర్టు తీర్పు కోసం టీవీలు, మొబైల్ ఫోన్లు చూస్తు ఉత్కంఠకు గురయ్యారు. పొద్దున్న కోర్టు మధ్యాహ్నంను వాయిదా వేసింది. మధ్యాహ్నం భోజన విరామం తర్వాత వాయిదా వేసింది. భోజన విరామం తర్వాత తీర్పు రేపటికి వాయిదా అని రావడంతో బీసీ రిజర్వేషన్ వచ్చిన ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచిన ప్రభుత్వం ఇప్పుడు కోర్టు తీర్పుతో ఎలాగు బీసీ రిజర్వేషన్లకే కోత పడుతుందని, మిగతా ఎస్సి, ఎస్టీ రిజర్వేషన్లు యదాథతంగా ఉంటాయని అనుకుంటున్నారు. కాగా రేపటి తీర్పు కోసం ఆశావహుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

# పులి దాడిలో గేదె మృతి



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 8 (జనం సాక్షి)** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని అనుకోడ అటవీ శాఖ ప్రాంతంలో పులి దాడిలో గేదె మృతి చెందింది. సోమవారం%ు% అడవుల్లోకి పశువులు మేత కోసం వెళ్లాయి. దీంతో అను కోడ గ్రామానికి బై రి గోపి అనే రైతుకి చెందిన చెందిన గేదె (పెయ్యా) ఆ రోజు ఇంటికి తిరిగి రాలేదు. ఆచూకీ కోసం అటవీ ప్రాంతంలో గాలింపు చేపట్టారు. దీంతో మంగళవారం అనుకోడా గుట్ట ప్రాంతంలో గేదె ఆచూకీ లభించింది. వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో బుధవారం సంఘటన స్థలానికి చేరుకున్న అటవీశాఖ అధికారులు పులి దాడిలో గేదె మృతి చెందినట్లు నిర్ధారించారు. గేదె ఖరీదు రు.50 వేల వరకు ఉంటుందని బాధితుడు గోపి మీడియాకు తెలిపారు. తనకు చేతికి వచ్చిన గేదె మృతి చెందడంతో తనకు నష్టపరిహారం చెల్లించాలని అటవీశాఖ అధికారుల ను గోపి వేడుకున్నారు. గోపికి నష్టపరిహారం ఇప్పించేందుకు ఉన్నత శాఖ అధికారులకు నివేదిక పంపించి నష్టపరిహారం మంజూరి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు బీట్ అధికారి శ్రీదేవి తెలిపారు. అనంతరం సమీప గ్రామాల్లో పులి కదలికలకు సంబంధించి డప్పు చాటింపు చేయించారు

## బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన మొండిగుట్ట యువకులు



**నిర్మల్ బ్యూరో, అక్టోబర్08,(జనంసాక్షి)** మామడ మండలం మొండిగుట్ట గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు 50 మంది బుధవారం ఇస్లవాత్ బాలాజీ , రమేష్, భీమేశ్ లఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై, డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య విలువలను కాపాడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే. ప్రజల అభివృద్ధి, సామాజిక న్యాయం, మరియు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ ఎల్లప్పుడూ ముందుంటుంది. యువత ఈ ఆలోచనలకు ఆకర్షితులవ్వడం సంతోషకరం'' అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులను డీసీసీ అధ్యక్షులు కండువా కప్పి, పార్టీ లోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నేనావత్ శ్రీనివాస్ , రాథోడ్ వసంత, బోడ సునీల్, దుంగవత్ విజయ్, బోడ గజానంద్, ఆడే ప్రహ్లాద్, బోడ రాజు, జాదవ్ కిరణ్ తదితరులు చేరారు. ఈ కార్యక్రమం లో ,వ్యవసాయ మార్కెట్ సోమా భీమ్ రెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, మరియు పలువురు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వన్య ప్రాణుల ఆవశ్యకతపై అవగాహన

## డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్

**కాసిపేట అక్టోబర్ 8 ( జనం సాక్షి )** జాతీయ వన్యప్రాణి వారోత్సవాల సందర్భంగా బుధవారం ముత్యంపల్లి సెక్షన్ పరిధిలోని ఆశ్రమ హై స్కూల్, మల్కపల్లి నందు విద్యార్థులకు వన్య ప్రాణుల ఆవశ్యకత గురించి ముత్యంపల్లి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాతీయ వన్యప్రాణుల వారం అక్టోబర్ 2 నుండి 8 వరకు నిర్వహిస్తామని ఈ సంవత్సరం వన్యప్రాణుల యొక్క వారం ఇతివృతం ఏమనగా మనిషి- వన్యప్రాణుల సహజీవనం మానవులు మరియు వన్యప్రాణుల మధ్య పరస్పర చర్యలను పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకోవడం జరుగుతుందని మానవులకి వన్యప్రాణులకు మధ్య పెరుగుతున్న సంఘర్షణ నుండి సహజీవనం వైపు దృష్టి మరలచేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ,విద్యార్థులు ఈ దశ నుండే పర్యావరణం పై అలాగే వన్యప్రాణుల సంరక్షణ పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థులకు వన్యప్రాణుల ఆవశ్యకతకు సంబంధించిన వీడియోలను చూపించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు హరి నాయక్, శంకర్ బీట్ ఆఫీసర్ శ్రీధర్ పాల్గొన్నారు



# ఆ సాంఘీక కార్యకలాపాలపై ఉక్కుపాదం




పాలకుర్తి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన సీపీ సన్ ప్రీత్ సింగ్

**పాలకుర్తి, అక్టోబర్ 08(జనంసాక్షి)** అసాంఘీక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశించారు. వార్షిక తనిఖీలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా పోలీస్ స్టేషన్లోకి రాగానే సిబ్బంది. నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్టేషన్లోని పలు రికార్డులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ లోని సిబ్బంది పనితీరుతో పాటు వారి ఆరోగ్య పరిస్థితులు, స్టేషన్లో నమోదవుతున్న కేసుల వివరాలు ఉంటే సత్వరమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కోర్టు డ్యూటీ రికార్డులు, పెండింగ్ కేసుల గురించి కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. జనగాం డీసీపీ రాజమహేంద్రనాయక్ తో కలిసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఆసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలని అన్నారు. ఈ ప్రాంతంలో అర్బిఎఫ్ చైన్ సిస్టం లో డబ్బులు పెట్టి మోసపోయిన బాదితులు పోలీస్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. మండలంలోని మంచుప్పుల గ్రామానికి చెందిన కాకర్ల రమేష్ అనే వ్యక్తి తనను గత రెండేళ్ల క్రితం కులం నుంచి బహిష్కరించిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీ సన్ ప్రీత్ సింగ్ కు ఫిర్యాదు చేశారు. అదే విధంగా తొర్రూరు గ్రామానికి చెందిన గుర్రం వెంకటమ్మ అనే మహిళకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరి కావడంతో ఇల్లు ప్రహరి నిర్మాణం చేపడుతుండగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అన్యాయంగా కూల్చారని తనకు న్యాయం చేయాలని వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్యకు పిర్యాదు చేశారు. అంతకు ముందు పోలీస్ స్టేషన్ ఎదుట మంచుప్పుల, తొర్రూరు గ్రామాలకు చెందిన బాదితులు కొద్దిసేపు సీపీ సన్ ప్రీత్ సింగ్ తమకు న్యాయం చేయాలని బైటాయించారు. సీఐ జానకిరాంరెడ్డి జోక్యం చేసుకొని ఇరువురు బాదితులకు న్యాయం చేస్తామని పిర్యాదులు ఇవ్వాలని కోరడంతో విరమించారు. ఆయన వెంట సీఐ జానకిరాంరెడ్డి, ఎస్సైలు దూలం పవన్ కుమార్, లింగారెడ్డి, యాకూబ్ హుస్సేన్, సిబ్బంది ఉన్నారు.

# ఓట్ చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ



**నిర్మల్ బ్యూరో, అక్టోబర్08,(జనంసాక్షి)** బీజేపీ తన అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను అణిచివేయాలని చూస్తోందని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు , టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్ లు అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు నిర్మల్ నియోజకవర్గంలోని దిలావర్పూర్, సారంగాపూర్, లక్ష్మణచందా, మామడ మండలంలో ఓటు చోరీపై కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతకాల సేకరణ చేపట్టారు. ఓటు హక్కు కోల్పోవడం అంటే సర్వం కోల్పోవడం అని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు గతంలో ఓట్లను అపహరించాయని, శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో వ్యత్యాసం ఉందని చెప్పారు. ప్రజలందరు మాకెందుకు అనుకుంటే బీజేపీ ప్రభుత్వం ఈసీతో కలిసి మన ఓట్లను చోరీ చేస్తున్నదని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పాల్పడిన ఓట్ల చోరీపై అలుపెరుగని పోరాటం చేస్తున్నారని అన్నారు. రాహుల్ గాంధీ చేస్తున్న ఓటు చోరీ పోరాటంలో కేంద్ర ప్రభుత్వం, ఈసీ సరైన సమాధానం చెప్పలేదని వారు మండిపడ్డారు. ఓటు చోరీలు, ఈసీ పాక్షిక వైఖరికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ స్వరం కలిపి పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్, నిర్మల్, సారంగాపూర్ వ్యవసాయ మార్కెర్ కమిటీ చైర్మన్ లు సోమ భీమ్ రెడ్డి, అబ్దుల్ హాది,మండల పార్టీ అధ్యక్షులు తక్కల విద్యాసాగర్ రెడ్డి, బొల్లోజీ నర్సయ్య, వొద్నలా రాజేశ్వర్, బుజంగా శ్రీనివాస్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి,మాజీ చైర్మన్ లు దేవేందర్ రెడ్డి,చించొలి శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, దశరథ్ రాజేశ్వర్, మషీర్, సత్యపాల్ రెడ్డి, ముత్యం రెడ్డి, లక్కడి శంకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ నరేష్ రెడ్డి, ఈటల శ్రీనివాస్, రఫీ , జైసింగ్, తదితరులు ఉన్నారు.

## ఓటు చోరీ సంతకాల కార్యక్రమంలో భాగంగా విస్తారంగా ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులు



**సారంగాపూర్ అక్టోబర్ 8 (జనం సాక్షి)** నిర్మల్ జిల్లాలో బుధవారం కాంగ్రెస్ పార్టీ విస్తృతంగా ప్రచారం చేసింది నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డి సిసిఅధ్యక్షులు కూచడి శ్రీహరి రావు ,నిర్మల్, ముధోల్, ఖానాపూర్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంభూపాల్ సారంగాపూర్ మండలంలోని బీరవెల్లి, మలక్ చించొలి, సారంగాపూర్ గ్రామలలోఓటు చోరీ సంతకాల సేకరణ బీజేపీ పార్టీ వేరే రాష్ట్రలలో దొంగ ఓట్లు చలామణి చేస్తూ ఓటు చోరీ చేస్తున్నాదనీ కావున రాబోయే అసెంబ్లీ ఎన్నికలల్లో నిలదీసి బీజేపీ పార్టీ నీ ఓడించాలని బుద్ధి చెప్పాలని అన్నారు. రాహుల్ గాంధీ ఆదేశానుసారం దేశం మొత్తంలో ఇలాంటి అవకతవకలు జరగకుండా కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకోవాలని తెలిపారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలం లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మార్కెట్ చైర్మన్, మార్కెట్ డైరెక్టర్ లు, మరియు అడెల్లి టెంపుల్ డైరెక్టర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, సీనియర్ కార్యకర్తలు అందరు హాజరు అయి ఓటు చోరీ సంతకాల సేకరణ లో పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం లో టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎంబడి రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లోజు నర్సయ్య . సారంగాపూర్,నిర్మల్ మార్కెట్ చైర్మన్ లు అబ్దుల్ ఆది, సోమ బీమ్ రెడ్డి,సారంగాపూర్ మాజీ జడ్పీటీసీ పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశరథ్ రాజేశ్వర్, ఉద్యమ నాయకులు కొట్టె శేఖర్,మండల ప్రధాన కార్యదర్శి ఏనుగు ముత్యం రెడ్డి,ఉప అధ్యక్షులు పూర్ మండల సోషల్ మీడియ కో ఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్, నాయకులు మసీర్, భూమారెడ్డి,లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ ఎన్నికల నిర్వహణపై సిబ్బంది సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



**ములుగు ప్రతినిధి,అక్టోబర్ 08(జనంసాక్షి).**గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రారంభం నుండి ముగింపు వరకు సమర్థవంతంగా నిర్వహణపై సిబ్బంది సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణపై ఆర్వోలు, ఏఆర్వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నామినేషన్ నుండి లెక్కింపు వరకు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులు నామినేషన్ల దాఖలు, అర్హతలు, పరిశీలన, గుర్తులు కేటాయింపు, నామినేషన్ల ఉపసంహరణ, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, కేంద్రాలు స్ట్రాంగ్ రూములు ఏర్పాటు తదుపరి ఎన్నికల నిర్వహణలో పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు తదితర అన్ని అంశాలపై ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది నిర్వహించాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిష్పక్షపాతంగా ఎన్నికల నిబంధనల మేరకు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో నిబంధనలు ఎప్పటికప్పుడు మారుతుంటాయని, మారిన అంశాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని ఎప్పటికప్పుడు అప్డేట్ కావాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఏదైనా డౌట్స్ వస్తే చాలా సమస్యలు వస్తాయని, ముందు నుండే సమగ్రమైన స్పష్టమైన అవగాహన కలిగి ఉండటం వల్ల ఎన్నికలను సమర్థవంతంగా ఎలాంటి పొరపాటుకు నిర్వహించొచ్చని వివరించారు. ఎన్నికలు ట్రాన్సరెన్సీ, సక్సెస్ ఫుల్ గా జరగాలని ఆయన స్పష్టం చేశారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు సిబ్బందికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో డిపిఓ దేవ్ రాజ్, ఆర్వోలు, ఏఆర్వోలు, మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ గుడి వరకు మట్టి రోడ్డు వేయాలి

## ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డికి వినతి పత్రం



**మల్హర్, అక్టోబర్ 08(జనంసాక్షి)**మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ఎస్సీ కాలనీకి సమీపం ఉన్న పోచమ్మ గుడికి మట్టి రోడ్డు తో పాటు ఊర చెరువు కట్ట పై ఉన్న తుమ్మ చెట్లు తొలగించి మట్టి రోడ్డు వేయాలని బుధవారం రోజున తాడిచర్ల గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.ఎస్సీ కాలనీ పోచమ్మ గుడి వరకు రోడ్డుతో పాటు, ఊర చెరువు కట్ట పైనా రోడ్డు అస్తవ్యస్తంగా ఉండడంతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు నాయకులు తెలిపారు. రైతుల సమస్యలను ఏఎమ్మార్ అధికారులు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ సర్పంచ్ దన్నపనేని అశోక్ రావు,మాజీ ఉపసర్పంచ్ ఉప సర్పంచ్ ఇందారపు చంద్రయ్య, కేసారపు చంద్రయ్య, బొబ్బిలి రాజు గౌడ్, మాచర్ల సమ్మయ్య, అంగజాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన మాజీ కౌన్సిలర్ నాగిశట్టి పద్మ ప్రసాద్



**నర్సంపేట సెప్టెంబర్ 8 ( జనం సాక్షి)**నర్సంపేట పట్టణం మున్సిపాలిటీ 10 వార్డులోని కిఎంశే సాంబారి సత్యం బుధవారం అకాల మరణంచెందడంతోవారి పార్థివ దేహానికి 10 వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ శ్రీ నాగిశెట్టి పద్మ ప్రసాద్ . పూల మాల వేసి, ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి నివాళులు అర్పించి, అనంతరం వారి కుటుంబానికి ఆర్థికసహాయం గా 5000 రూపాయలు సహాయం అందించి, వారి ఆత్మకు శాంతి చేకూర్చాలనీ భగవంతున్ని మన స్ఫూర్తిగా కోరుకొన్నారు... ఈ కార్యక్రమంలో ఎదరబోయిన రామస్వామి, మామిడాల బిక్షపతి, వలుస సత్యం, డాక్టర్ హరి బాబు, మూస్కు రాజేందర్, పసునూరి రమేష్, నాగిశెట్టి ప్రవీణ్, పస్తం కృష్ణ, ఆరేపల్లి కిరణ్ , కంప సమ్మయ్య, మల్యాల శ్రీనివాస్, అడెపు రవిందర్, చిటిమల్ల నరేష్, గ్యార శ్రీకాంత్, తదితరులు పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది

# ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 08 ( జనం సాక్షి ) :**ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల ని అంగన్వాడి టీచర్ వేల్పుల సువర్ణ అన్నారు.మండ లంలోని మీదికొండ గ్రామంలో గల రెండవ అంగన్వాడి సెంటర్లో బుధవారం అంగన్వాడి టీచర్ వేల్పుల సువర్ణ అధ్యక్షతన పోషణ మాస మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటిపరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ పౌష్టికాహారం తోనే గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటా రని, సమతులఆహారంతో సంపూర్ణ ఆరోగ్యసమసమా జం రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఈ నెల 16వ తేదీ వరకు జరగ నున్న పోషణ మహోత్సవాల్లో అంగన్వాడీటీచర్లు ప్రతి ఇంటిని సందర్శించి పోషణ లోపం ఉన్న గర్భిణీలను, తల్లులను, చిన్నారులను గుర్తించి ఆరోగ్య వంతులుగా చేయడం కార్యక్రమ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. పిల్లల ఆరోగ్య పరిరక్ష ణకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపో వడం వలన దోమలు, ఈగలు పెరిగి అనేక రకాల వ్యాధులు వస్తా యని ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశు భ్రంగా ఉంచు కునేలా ప్రజలందరికీ అవగాహన కల్పించాలని అన్నా రు.పిల్లలకు సక్రమంగా పోషకాహారంఅందేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అంగన్వాడి టీచర్లపై ఉందని అన్నారు. పోషణ మాస ఉత్సవాల సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో అంగన్వాడి టీచర్ వేల్పుల సువర్ణ, పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్, గ్రామ నాయకులు నాగరబోయిన యాదగిరి, చిలువేరు మధు, దండిగా నరేందర్, నాగరబోయిన మహేష్, కాసాని వెంకటయ్య, శివ, శాగ వెంకటయ్య, చిలువేరు చంద్రయ్య, ఏఎన్ఎం కవిత, ఆశా కార్యకర్తలు రజిత, పుష్పలత,గ్రామ పెద్దలు ,గర్భిణీలు,బాలింతలు, చిన్నా రులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ కేంద్రంలో విద్యుత్ విజిలెన్స్ అధికారులు ముమ్మర తనిఖీలు



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 08 ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలో విద్యుత్ శాఖ టౌన్ఏఈపి శంకర్ ఆధ్వర్యంలో విద్యుత్ విజిలెన్స్ అధికా రులు ముమ్మ ర తనిఖీలు నిర్వహించారు. బుధవారం ఘనపూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో విద్యుత్ శాఖ విజిలెన్స్ సిబ్బంది ఆధ్వర్యంలో టౌన్ ఏఈ పి శంకర్ సమక్షంలో విద్యుత్ చౌర్యం,పేరుక పోయిన విద్యుత్ మొండి బకాయిలు తదితర అంశాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి విద్యుత్ బకాయిలు వసూలు చేశారు. ఈ సందర్భంగా టౌన్ ఏఈ శంకర్ మాట్లాడు తూ ప్రజలు విద్యుత్ బకాయిలు చెల్లించి అధికారుల కు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ యాదగిరి,లైన్మెన్ లు వాసం పాష, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థికసహాయం

**ఏటూరునాగారం,అక్టోబర్ 08(జనంసాక్షి).**మండలం లోని షాపెల్లి గ్రామానికి చెందిన మాదరి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్య కారణంతో మరణించగా బుధవారం నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమాని ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు హాజరై వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి ఆర్థిక సహాయం అందించారు.అనంతరం చల్పాక గ్రామానికి చెందిన ఊకే కృష్ణారావు గత కొద్ది రోజుల క్రితం పిడుగుపాటుతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్, కాకులమర్రి ప్రదీప్, తాడూరి రఘు, శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కోట నరసింహులు, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, మాదరి చంద్రమౌళి, మాదరి రాంబాబు, మాదరి చిరంజీవి, రాజు, చల్పాక గ్రామ కమిటీ అధ్యక్షులు బోడ శంకర్ , కుదురుపాక కృష్ణ, ఆలం స్వామి, మడప శంకరయ్య, ఈసం జానకమ్మ, కర్న వెంకటేష్, ఆలం సబిత, అట్టం సత్యనారాయణ, అంతటి సంతోష్, శివుడు, సకినాల రాకేష్, కోడిప బాబూరావు, కోరం సుధాకర్, కర్న గోపి, బందెల ప్రవిన్, కర్న మహేష్, పడిదలునవిన్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



**కాటారం, అక్టోబర్ 8 (జనం సాక్షి):**కాటారం మండలంలో ఇటీవల మరణించిన పలు బాధ్యత కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పమర్శించారు. దామరకుంట గ్రామానికి చెందిన జిల్లెల పెద్ద లింగయ్య, విలాసాగర్ గ్రామానికి చెందిన రోడ్డవేన లక్ష్మి, దేవరంపల్లి గ్రామానికి చెందిన రెబ్బ రాజమల్లక్క కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షులు రవి, చిట్యాల నర్సయ్య, ఆర్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరించిన పోదెల శ్రీనివాస్

**నూగూర్ వెంకటాపురం అక్టోబర్ 8(జనం సాక్షి ):-** ములుగు జిల్లా వెంకటాపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపిడివో )గా మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పోదెల శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఎంపిడివో మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రభుత్వం ప్రజలకు అందజేసే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సత్వరమే అందేలా కృషి చేస్తానన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమం లో సూపెర్నిడెంట్, ఎంపివో, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బాలుర ఉన్నత పాఠశాలలో వన్యప్రాణి సంరక్షణ చిత్రలేఖన పోటీలు



**మహదేవపూర్: సెప్టెంబర్ 8 (జనంసాక్షి),**వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాల ముగింపులో భాగంగా జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మహదేవపూర్ లో చిత్రలేఖన పోటీలు నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు అన్నారు. బయాలజీ ఉపాధ్యాయులు బి ప్రభాకర్ రెడ్డి. బి తిరుపతిరెడ్డి . సీనియర్ ఫిజిక్స్ ఉపాధ్యాయులు.బి రాజిరెడ్డి.ఈసందర్భంగా మాట్లాడుతూ.వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాలు ఈ నెల 2నుండి 8వతేది వరకు జరిగినకార్యక్రమంగురించి వన్యప్రాణుల సంరక్షణ వల్ల జీవవైవిధ్యాన్ని,పర్యావరణ వ్యవస్థల సమతుల్యతను వన్యప్రాణుల మనుగడను కాపాడటానికి భారత ప్రభుత్వం 1972లో వన్యప్రాణి సంరక్షణ చట్టం చేసిందని, ప్రకృతిలో నుండి చాలా జంతువులు అంతరించి పోతున్నాయని, ఇంకెన్నో జంతువులు రెడ్ డేటా బుక్ లో చేర్చబడి ప్రమాదం అంచున ఉన్నాయని, ప్రతీ జంతువు పర్యావరణ పరిరక్షణలో భాగమేనని వాటిని మరియు వాటి సహజ ఆవాసాలను సంరక్షించవలసిన ఆవశ్యకత ఎంతో ఉందని విద్యార్థులకు వివరించారు.ఇలాంటి కార్యక్రమాలవల్ల అంతరించి పోతున్న జాతులను జన్యు వైవిధ్యాన్ని కాపాడటం ఫుడ్ చైన్ కు విఘాతం జరగకుండా కుమార్ అధ్యక్షత వహించి విజేత లకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో కుమార్,కోటేశ్వర్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## 39 వ డివిజన్లో కాంగ్రెస్ సంతకాల సేకరణ



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 08 (జనంసాక్షి) :** ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ చేపట్టిన ఓట్ చోర్ అనే కార్యక్రమాన్ని గోపాల నవీన్ రాజ్ పర్యవేక్షణ లో 39 వ డివిజన్ లో బుధవారం డివిజన్ అధ్యక్షుడు షేర్ల కిషోర్ అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా ప్రజల నుండి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి డివిజన్ లోని ముఖ్య నాయకులు బాసాని శ్రీనివాస్ ,సిద్ధం రాము, మేడిది మధు డివిజన్ మహిళా అధ్యక్షురాలు శ్రీరాముల రజిత, కన్నెబోయిన సునీత, ధనలక్ష్మి, వంటల మల్లమ్మ, ఆకుల నరేష్, కంచి మనోహర్, గాదె నర్సింగం, షేర్ల భరత్, పిన్న వినయ్, కొండపలకల నాగరాజు, తంగేళ్ల దేవేందర్, వల్లకాట్ల సతీష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.

## రంగస్థవ్‌లో రాజోలు విద్యార్థుల ప్రతిభ



**కురవి, అక్టోబర్ 08 (జనంసాక్షి):** రంగోత్సవ్ సెలబ్రేషన్స్ ఆల్ ఇండియా ఆర్ట్ కాంపిటీషన్స్ ముంబై సంస్థ వారు ఆగస్టు నెలలో నిర్వహించిన స్టేట్ లెవెల్ ఆర్ట్ కాంపిటీషన్లో జడ్పీహెచ్ఎస్ రాజోలు పాఠశాల నుండి కలరింగ్, కార్టూన్,హ్యాండ్ రైటింగ్, కొలేజ్ కాంపిటీషన్లో 58 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో 20 మంది విద్యార్థులకు ఒక ఆర్ట్ మెరిట్ అవార్డు, 10 గోల్డ్ మెడల్, ఐదు సిల్వర్ మెడల్స్, నాలుగు బ్రాంజ్ మెడల్స్ విద్యార్థులు సాధించడం జరిగింది . ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘువేందర్ విద్యార్థులను, ఆర్ట్ టీచర్ ప్రభాకర్ ను అభినందిస్తూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు వారిలో దాగివున్న కళా నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దామోదర్ , మోహన్, సురేష్, రవికుమార్, రాజేశ్వరి, కిషన్, భవాని, సతీష్ కుమార్, కిరణ్ కుమార్, ప్రకాష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జడ్పీటిసి బరిలో.... జాదవ్ వినోద్



**సారంగాపూర్, అక్టోబర్ 8 (జనంసాక్షి):** ఈసారి జిల్లాలో జరగనున్న జడ్పీ టిసి (జిల్లా పరిషత్ టెరిటోరియల్ కాంస్టిట్యూయెన్సీ) ఎన్నికల్లో సారం గాపూర్ నియోజకవర్గ స్థానాన్ని ఎస్టీ (షెడ్యూల్డ్ తెగలు) కోటాకు కేటాయించిన నేపథ్యంలో, బీజేపీ పార్టీ నుంచి కుప్టి తాండాకు చెందిన జాదవ్ వినోద్ బరిలోకి దిగేందుకు సన్నద్ధమవుతున్నారు. గతంలో ఇదే స్థానం నుంచి పోటీ చేసి అనుభవం పొందిన వినోద్, రాజకీయంగా గ్రాసు పట్టిన వ్యక్తిగా గుర్తిం పు పొందారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆయనకు ఉన్న బలమైన మద్దతు, స్థాని క సమస్యలపై నిబద్ధతతో పనిచేసిన సామాజిక సేవా చరిత్ర ఈసారి పార్టీ కార్యకర్తల మధ్య చర్చనీయాంశంగా మారింది. బలమైన సామాజిక మద్దతు తో పాటు, పార్టీ వ్యవస్థలో చురుకైన పాత్ర పోషిస్తున్న వినోద్ పేరు బీజేపీ అభ్యర్థిగా ప్రచారంలో ఉంది. అయితే, అభ్యర్థిత్వంపై తుది నిర్ణయం పార్టీ అధిష్ఠానం తీసుకోవాల్సిన నేపథ్యంలో, నియోజకవర్గంలో రాజకీయ ఉత్కంఠ నెలకొంది.

## తెర్వి కార్యక్రమానికి హాజరయిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నెరడిగొండ అక్టోబర్ 8 (జనంసాక్షి):** మండలంలోని వాగ్దారి గ్రామానికి చెందిన జాదవ్ పరుశురాం ఇటీవల స్వర్గస్తులైనారు. మంగళవారం రోజున వారి స్వగ్రామమైన వాగ్దరి గ్రామంలో నిర్వహించిన తెర్వి కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ దేవుని ప్రార్తిం చారు.బాధిత కుటుంబాలకు మనోధైర్యాన్ని కల్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మరణానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.ఆయన వెంట మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ రవీందర్ రెడ్డి దేవేందర్ రెడ్డి ప్రతాప్ నారాయణ రెడ్డి తదితరులు ఉన్నారు.

# భారతీయ జనతా పార్టీలో చేరికలు



**కాళేశ్వరం , అక్టోబర్ 09, (జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి అధ్యక్షతన మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన కంకణాల రాజిరెడ్డి , మెరుగు లక్ష్మణ్ , సారంగపాణి లు బీజేపీ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీ పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా చల్ల నారాయణరెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎన్నికల దృష్ట్యా బీజేపీ పార్టీలో చేరికలు జరగడం శుభపరిణామం అని అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు, వారి పరిపాలన కు ఆకర్షితులై బీజేపీ పార్టీలో చేరడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి 22 నెలలు అవుతున్న కానీ ప్రజలకు హామీ ఇచ్చిన 6 గ్యారెంటీ లలో ఒక్కటి కూడా అమలు చెయ్యలేదని అన్నారు. రాబోయే రోజులలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అలాగే స్థానిక సంస్థల ఎన్నికలలో మహాదేవపూర్ లోని అన్నీ స్థానాలలో పోటీ చేసి గెలిచి తీరుతామని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని,అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక భారీ మూల్యం చెల్లించుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్, జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి బల్ల శ్రావణ్ కుమార్,కార్యదర్శి సంతోష్, మండల నాయకులు కన్నెబోయిన ఐలయ్య, చాగర్ల రవీందర్,దడిగేల వెంకటేష్, కొక్కు రాకేష్, రాము ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యం


- కళాశాల ప్రిన్సిపాల్ ఏ భుజేందర్ రెడ్డి



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 08 (జనంసాక్షి) :** స్వచ్ఛత ఈ సేవ వారోత్సవాలు అక్టోబర్ 2 నుండి 8 అక్టోబర్ 2025 వరకు ముగింపు సందర్భంగా ఏవివి కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ పై అవగాహన మరియు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. మహాత్మా గాంధీ ఆశయాల మేరకు కేంద్ర ప్రభుత్వం గాంధీ జయంతి నుండి వారం రోజులు స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం ద్వారా సమాజంలో ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగించాలని అందులో భాగంగా ఏ వివి కళాశాలలో విద్యార్థులు శ్రమదానంతో కళాశాల చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మన చుట్టూ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉన్నప్పుడే మనకు ఆరోగ్యవంతమైన జీవితము లభిస్తుందని కావున ప్రతి ఒక్కరు పరిశుభ్రతపై దృష్టి చారించాలని అన్నారు ,అలాగే కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ చుట్టూ పరిసరాలు ఆరోగ్యంగా ఉండాలని అందులో మనం ఉండాలని అనే నానుడి ప్రకారం మనం శుభ్రంగా ఉంటూ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉన్నప్పుడే మనకు ఆరోగ్యం మైన సమాజంలో ఉంటామని లేని యెడల మన ఇల్లు మాత్రమే శుభ్రంగా ఉండి పరిసర ప్రాంతాలు అపరిశుభ్రతతో ఉంటే అది అనారోగ్యాలకు దారితీస్తుందని కావున ప్రతి ఒక్కరూ మనము మన చుట్టుప్రక్కల పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని ముఖ్యంగా ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు ప్రజలకు ఈ విషయంలో అవగాహన కలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ గోపి, సీనియర్ వాలంటీర్లు దేవిశ్రీప్రసాద్,సాత్విక్, ఉదయశ్రీ, సాయి హర్షిత్ క్రాంతి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక

- కండువా కప్పి ఆహ్వానించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ధన



**చెన్నారావుపేట, అక్టోబర్ 8(జనంసాక్షి):** మండలంలోని లింగగిరి గ్రామ బిఆర్ఎస్ నాయకులు మాదారపు మనోహర్ కాంగ్రెస్ పార్టీలో చేరాడు. చెన్నారావుపేట కాంగ్రెస్ మండల అధ్యక్షు లు సిద్ధన రమేష్ కాంగ్రెస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. దళిత బంధు ఇస్తామని, మూడెకరాల భూమి ఇస్తామని గత బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. బిఆర్ఎస్ నాయకుల మోసాలకు విసుగు చెంది కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పెట రమేష్, మండల ప్రచార కార్యదర్శి మాదారపు చరణ్ కుమార్, యూత్ అధ్యక్షులు బండి హరీష్, లింగగిరి గ్రామ అధ్యక్షులు మంద సోమయ్య, బొంత శ్రీను, లింగగిరి యూత్ అధ్యక్షులు పసునూరి ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ ఎన్నిక



**చెన్నారావుపేట, అక్టోబర్ 8(జనంసాక్షి):** తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయి స్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ చెన్నారావుపేట మండల కార్యవర్గాన్ని జిల్లా కార్యదర్శి అంజద్ ఖాన్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా బుధవారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి విశిష్ట అతిథిగా పాల్గొన్నారు.మండల అధ్యక్షుడిగా గుగులోతు వీరన్న, గౌరవ అధ్యక్షుడిగా ఎర్రబోయిన రవీందర్, కార్యదర్శిగా వై. విజయ శంకర్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ అంకుష్, గుగులోత్ అశోక్, కోశా ధికారిగా తెప్ప చిరంజీవి, ప్రచార కార్యదర్శిగా దారావత్ సంతోష్, సహా య కార్యదర్శులుగా బక్కి రాజేందర్, దేగల రాజు, కార్యవర్గ సభ్యులుగా ఒగ్గుల నరేందర్, గంధం దేవేందర్, సామంతుల రాకేష్, దార్ల నరసింహస్వామిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ నాన్ గెజిటెడ్ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి రూ.12 వేల ఆర్థిక సహాయం

**చెన్నారావుపేట, అక్టోబర్ 8 (జనంసాక్షి):** మృతురాలి కుటుంబానికి చెన్నారావుపేట గ్రామంలోని ఆదర్శనగర్ కాలనీవాసులు రూ. 12 వేలను ఆర్థిక సహాయంగా అందించారు. ఇదే కాలానికి చెందిన అల్లాడి చిన్న భద్రమ్మ అనారోగ్యంతో గత కొద్ది రోజుల క్రితం మృతి చెందింది. ఆమె కుటుంబానికి ఆదర్శ కాలనీవాసులంతా కలిసి రూ. 12 వేలను ఆర్థిక సహాయంగా అందించి పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ కాలనీవాసులు కుండె సాంబశివుడు, గొడిశాల సురేందర్, కంది నారాయణరెడ్డి, ఇళ్ల సూరయ్య, ఎర రవీందర్, ముదురు రమేష్, కుసుమ సారంగపాణి, పులి రమేష్, ఆరే మహేందర్, అల్లాడి సంపత్, తాళ్లపెల్లి చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ మతంలోకి మారిన ఎస్సీ, బీసీ వ్యక్తుల కుల ధ్రువీకరణ పత్రాలను రద్దు చేయాలి

**తహసిల్దార్‌కు వినతి**

**మహదేవపూర్: అక్టోబర్ 8 (జనంసాక్షి):** క్రైస్తవ మతంలోకి మారిన షెడ్యూల్ కులాలు ఎస్సీ .మరియు బిసి వెనుకబడిన వర్గాలవ్యక్తులు భారత రాజ్యాంగం ప్రభుత్వ మార్గదర్శకాలకు వ్యతిరేకంగా కుల ధ్రువపత్రాలు ఉపయోగించి రిజర్వేషన్ సీట్లలో ఎన్నికల్లో పోటీ చేయకుండా వారి కుల దృవపత్రాలను రద్దు చేయాలని నేతకాని రాష్ట్ర యువజన నాయకులు దుర్గం శ్రీనివాస్. రాష్ట్రబీసీ నాయకులు కారేంగల శ్రీధర్ రావు. మహదేవపూర్ మండల బీసీ నాయకులు గడ్డం శ్రీనివాస్. బుధవారం రోజున తాసిల్దార్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. భారత రాజ్యాంగంలో హార్టికల్ 341, 342 ,ప్రకారం, షెడ్యూల్ కులాలు (ఎస్సీ )షెడ్యూల్ తెగలు (ఎస్టీ )గా గుర్తింపు పొందిన వారు సిక్కులు .లేదా బౌద్ధ మతాలను ఆచరించి వారికి వర్తిస్తాయి. కానీ క్రైస్తవ మతంలోకి మారిన వ్యక్తులు షెడ్యూల్డ్ కులానికి చెందిన వారిగా పరిగణించరాదని భారత రాజ్యాంగం షెడ్యూల్డ్ కులాలు ఆర్డర్ 1950. ఫ్యారాగ్రాఫ్ 3 స్పష్టంగా పేర్కొంటుందని. అలాగే వెనుకబడిన వర్గాల బీసీ కేటగిరీలో రిజర్వేషన్ పొందడం ఆర్టికల్ 15 (4). ఆర్టికల్ 16 (4) ఆధారంగా సామాజిక విద్యాపరంగా వెనుకబడిన వర్గాలు అనే నిర్వచనం పై ఆధారపడి ఉంటుంది. కానీ ఒక బీసీ వ్యక్తి క్రైస్తవ లేదా ముస్లిం మతంలోకి మారిన తర్వాత ఆయన ఆమె పూర్వ సామాజిక వర్గానికి చెందారని. అందువల్ల బీసీ కేటగిరీ కింద ఉన్న రిజర్వేషన్ ప్రయోజనాలకు అర్హులు కారని జాతీయ వెనుకబడిన వర్గాల కమిషన్.( ఎన్సీబీసీ). సుప్రీంకోర్టు తీర్పులు



స్పష్టంగా పేర్కొన్నాయి. అదేవిధంగా ప్రస్తుతం ఎన్నికలు ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదని నామినేషన్లు స్వీకరించబడే ముందు క్రైస్తవ మతంలోకి మారిన ఎస్సీ, బీసీ వ్యక్తుల కుల ధ్రువత్పత్రాలను పరిశీలించి రద్దు చేయవలసిందిగా సమగ్రంగా అభ్యర్థిస్తున్నామని తమ వినతి పత్రములో పేర్కొన్నారు. అలాగే కుల ధ్రువ పత్రాలను దుర్వినియోగం చేసిన వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగిందని వారన్నారు.

# డిజిటల్ లైబ్రరీ సేవలను యువత సద్వినియోగం చేసుకోవాలి

**బచ్చన్నపేట అక్టోబర్ 8 (జనంసాక్షి):** డిజిటల్ లైబ్రరీ సేవలను విద్యార్థిని విద్యార్థులు యువత సద్వినియోగం చేసుకోవాలని డిజిటల్ లైబ్రరీ నిర్వాహకులు రాపెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. నిర్వాహకుని తల్లిదండ్రులు రాపెల్లి చంద్రమౌళి శంకరమ్మ తొ బుధవారం బచ్చన్నపేట మండల కేంద్రంలో డిజిటల్ లైబ్రరీ నీ ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ ఈ యొక్క డిజిటల్ లైబ్రరీ కాన్సెప్ట్ ఇంతవరకు ఎక్కడ లేదని మొట్టమొదటగా మనం మన జనగామ జిల్లా బచ్చన్నపేటలో ఈ యొక్క డిజిటల్ లైబ్రరీని (సొసైటీ ఆఫ్ డిజిటల్ ఎంటర్ప్రేనర్ ) సహకారంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనిలో ముఖ్యంగా కలెక్షన్ ఆఫ్ డిజిటల్ ఎడ్యుకేషన్ రిసోర్సెస్, ఈ బుక్స్, స్టడీ మెటీరియల్, వీడియోస్ రూపకంగా పైవన్నీ జస్ట్ వన్ క్లిక్ ద్వారా ఒకే దగ్గర లైబ్రరీలో అందుబాటులో ఉండుటకు ఈ యొక్క సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. డిజిటల్ లైబ్రరీ గ్రామీణ ఇండియా కనెక్టెడ్ స్మార్ట్ టుమారో అనే లక్ష్యంతో ఈ యొక్క కాన్సెప్ట్ తీసుకోవడం జరిగిందని దీనిని బచ్చన్నపేట మండలంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులు మరియు యువకులు ప్రజలందరూ ఉపయోగించుకోవాలని ఈ సెంటర్ ద్వారా డిజిటల్ లైబ్రరీని స్థాపించడం జరిగిందని ఈ లైబ్రరీలో సభ్యులుగా చేరి ఒక నెలలో 20 గంటలకు సంబంధించినటువంటి కోర్సును చేసుకోవచ్చు, లేదా నెలరోజులులో 20 రోజులు ఈ యొక్క సేవలను పొందుటకు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి అవకాశం ఉంటుందన్నారు. అతి తక్కువగా నెలవారి రుసుం ఉంటుందని డిజిటల్ లైబ్రరీ ద్వారా పిల్లలకు యువ కులకు అవగాహన శిక్షణలో పాల్గొన్నందుకు వారికి సోర్స్ ఢిల్లీ వారిచే సర్టిఫికెట్ ప్రధానం చేయబ డుతుందని కావున మండల ప్రజలందరూ డిజిటల్ లైబ్రరీని ఆదరించి మీరు సేవలను వినియోగం చుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో రాపల్లి జ్యోతి, ప్రసాదు,



పురాణం శ్రీనివాస్, శివ కుమార్, శ్రీ రామకృష్ణ విద్యా మందిర్ విద్యార్థినీ విద్యార్థులు 10 లైబ్రరీ గురించి తెలుసుకున్నారని అన్నారు.

# సీజేఐ పై దాడిని ఖండిస్తున్నాం : వీరస్వామి



**మంగపేట అక్టోబర్ 08 (జనంసాక్షి):** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ (సిజేఐ ) బి.ఆర్ గవాయ్ పై దాడి చేయడం హేయమైన చర్యని ఈ దాడి ను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలంగాణ అంబేద్కర్ సంఘం మండలశాఖ అధ్యక్షుడు యెంపెల్లి వీరాస్వామి అన్నారు. బుధవారం మండలంలోని కమలాపురం అంబేద్కర్ విగ్రహం వద్ద ఆ సంఘం సభ్యులు దాసరి బుజ్జి గాజర్ల అశోక్ లు సమావేశాన్ని ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా వీరస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీం కోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి (సిజేఐ) బి. ఆర్ గవాయ్ కేసు విచారణ చేస్తుండగా రాకేష్ కిషోర్ అనే లాయర్ ముసుగులో ఉన్న మతోన్మాద్ది, అజ్ఞాని, మూర్ఖుడు బూటు విసిరిన మతోన్మాద చర్యను తెలంగాణ అంబేద్కర్ సంఘం తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు. అనంతరం నల్ల బ్యాడ్జిలతో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలుపుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే రాజేష్ కిషోర్ పై చర్యలు చేపట్టి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం సభ్యులు బోడ రామచంద్రం, గుళ్లగట్టు విజయరావు, గాజర్ల రాజు, బూర్గుల సతీష్, దుర్గం శివప్రసాద్, బోడ శివయ్య, గాజర్ల సృజన్ ప్రసాద్, రామకృష్ణ, గుగ్గిళ్ల వంశీ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ ఆఫీసును పరిశీలించిన డిప్యూటీ కమిషనర్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని ఎక్సైజ్ ఆఫీసును బుధవారం ప్రొహిబిషన్, ఎక్సైజ్ వరంగల్ డివిజన్ డిప్యూటీ కమిషనర్ జి.అంజన్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా 2025%-%27 సంవత్సరాల కాలానికి గాను ఏ4 మద్యం షాపుల దరఖాస్తు ప్రక్రియను పర్యవేక్షించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. దరఖాస్తు దారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సులభతర దరఖాస్తు విధానం అమలు చేయాలని ఆయన ఆదేశించారు. అభ్యర్థులు సౌకర్యవంతంగా దరఖాస్తు చేసుకునేలా దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచడం, అప్లికేషన్ ఫీజు చెల్లించేందుకు అవసరమైన చలానాలను సమయానికి జనరేట్ చేయడం, దరఖాస్తుదారులకు మార్గదర్శకత్వం అందించేందుకు హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి. శ్రీనివాస్, భూపాలపల్లి, కాటారం, ములుగు, ఏటూరునాగారం స్టేషన్ల ఎక్సైజ్ సి.ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



# జనావాసాలపై వానర దండు




**సారంగాపూర్, అక్టోబర్ 8 (జనంసాక్షి):** సారంగాపూర్ మండల కేంద్రంలో కోతుల బెడద రోజు రోజుకు ఎక్కువ కావడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఇళ్లలో చొరబడి వీరంగం సృష్టిస్తున్న కోతులను తరిమే ప్రయత్నంలో ఎదురు తిరిగి దాడి చేసి గాయపరుస్తున్నాయి. చాలా మంది కోతుల దాడిలో గాయపడి ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. కొంత మంది కోతుల దాడి అవుతున్నారు. నియంత్రణకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. బుధవారం బస్టాండ్ ప్రయాణ ప్రాంగణంలో మీ సేవ సెంటర్ ముందు కోతుల గుంపు కనిపించింది. అందరూ భయభ్రాంతికి లోనయ్యారు కోతులను బందించి అటవీ ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేస్తున్నారు. తాము చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. వాటి నియంత్రణ కోసం ప్రత్యేక నిధులు కేటాయించి కోతుల నుంచి ప్రజలకు రక్షణ కల్పించాలని పలువురు కోరుతున్నారు.

# సైబర్ నేరాల పట్ల జాగ్రత్త వహించాలి

**ఎస్సై పరమేశ్వర్**



**శాయంపేట, అక్టోబర్ 8 (జనంసాక్షి):** శాయంపేట మండల కేంద్రం మహిళా సమాఖ్య భవనంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకా రంతో వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో సైబర్ నేరాల పట్ల అవగాహన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మారపెల్లి క్రాంతికుమార్ విడ్స్ కౌన్సిలర్ అధ్యక్షత వహించగా , స్థానిక ఎస్ఐ జక్కుల పరమేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడు తూ సైబర్ నేరాలు రోజుకు ఒక రకంగా, ఎప్పుడు ఏం జరుగుతు ందో, ఎలా మోసం జరుగుతుందో తెలిసేలోపే ఆర్థిక నష్టం జరుగు తుందని అన్నారు.ప్రస్తుత కాలంలో జరిగే మోసాలు బహుమతులు గెలుచుకున్నారని, మీ సంబంధికులు పోలీస్ స్టేషన్లో ఉన్నారని, మీ వాళ్లకు ప్రమాదం జరిగిందని, ఇలా అనేక రకాలుగా సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారు. అదేవిధంగా ప్రతీ ఒక్కరూ మీ పిల్లలు స్మార్ట్ ఫోన్ వాడే విధానాన్ని గమనించి తగిన జాగ్రత్తలు చెప్పాలని, మనీ యాప్ జోలికి వెళ్లకుండా, వాటి ద్వారా వచ్చే నష్టాలను పిల్లలకు తెలియజేయాలని అన్నారు. సైబర్ నేరాల ద్వారా మోసపోయామని వెంటనే గుర్తిస్తే పోలీసులకు సమాచారం అందిస్తే మీ డబ్బును రక్షించే ప్రయత్నం చేయొచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల నాయకురాలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో వన్య ప్రాణుల పాత్ర

- **అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు**



**సారంగాపూర్, అక్టోబర్ 8 (జనంసాక్షి):** పర్యావరణన్యప్రాణుల వారోత్సవాలు ముగింపు సందర్భంగా బుధవారం స్వర్ణ ఆశ్రమ పాఠశాలలోని బాలికల విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణలో వన్యప్రాణుల పాత్ర అంశం పైన వ్యాసరచన పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులకు పర్యావరణం పట్ల అవగాహన కల్పిస్తూ, పర్యావరణ పరిరక్షణలో వన్యప్రాణుల పాత్రను అటవీ అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎండి నజీర్ ఖాన్ ఉప అటవీ క్షేత్రాధికారి సారంగాపూర్, అనూష ప్రధాన ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు విద్యార్థులు, సుజాత,సంతోష్ అటవీ బీట్ అధికారులు పాల్గొన్నారు.